Reg. No. 1118. విడిపత్రిక అణ్ణన్నర.

ఆంధ్రపత్రిక

౩౦౦ (౧)

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS, THURSDAY, 25-5-1944 No. 47

బిషణ్ పూర్ ప్రాంతానికి కొత్త శత్రుసేనలు

మిట్కినా పరిస్థితిలో పెద్ద మార్పు లేదు

సింహళం, మే 23:— ఇంఫాల్ రంగంలో - ముఖ్యంగా బిషణ్ పూర్ ప్రాంతానికి శత్రువు కొత్త సేనలను రప్పించి ఎదుర్కొనటం, టిడ్డిం రస్తాన తీవ్రంగా విజృంభించి భంగపడటం, అరఖాన్ రంగంలో మిత్రసేనలు పెద్దశత్రుదళాన్ని తిరుగగొట్టడం, మిట్కినాలో పెద్దనర్వం కురిసి యుద్ధం మందగించటం, మోగాంగ్, కంగ్లాటాంబి ప్రాంతాల్లో మిత్రపురోగమనం, వేవెల్ ప్రభువు చిండిట్లరంగానికి వెళ్లి రావటం - ఇవీ ఇవాళ యుద్ధవిశేషాలు.

ఆగ్నేయ ఆసియా కమాండు ప్రకటన ఇలా చెబుతోంది:— మిట్కినాలో పెద్ద వర్షం పడుటవల్ల యుద్ధం కొంచెం తక్కువ స్థాయిలో పడ్డది. మొత్తం మీద పరిస్థితిలో పెద్ద మార్పేమీ కనిపించదు. గోతులలో నుంచి, గోడల చాటునుంచి శత్రువు పరోక్షిస్తునే వున్నాడు. మోగాంగ్ రంగములో వరాంగ్ లోని శత్రుసేనకు సహాయము పంపటానికి వాడు గావించిన యత్నాన్ని మళ్లీ భగ్నం చేశాం.

ఇంఫాల్, బిషణ్ పూర్ రంగాలు

ఇంఫాల్ రంగంలో, ముఖ్యంగా బిషణ్ పూరు ప్రాంతములో శత్రువుకు కొన్ని కొత్త సేనలు సహాయం వచ్చినట్లు కనిపిస్తుంది. అందువల్ల మళ్లీ ఇంకో దఫా విజృంభించే యత్నాలు వ్యక్తమౌతున్నయ్. టిడ్డిం రస్తాన 22 వ తేదీన ఫిరంగి దళంతో సహా వాని పదాతిదళం వచ్చి తీవ్రమైన దాడులు చెయ్యగా తిరుగగొట్టేశాం ఈప్రాంతాల్లో శత్రుసేనల వెనుక భాగాన మన గస్తీ సేనలు మంచి హడావిగడి తిరుగుతున్నయి.

ఇంఫాల్ ఉత్తరాన, మణిపూరు రస్తా తూర్పునా మనసేనలు పురోగమించినయి. ఎవరికీ చెందని ప్రాంతంలో శత్రుస్థావరాలపై మనసేనలు బాగా దెబ్బతీసినయి. కంగ్లా టాంబివద్ద ఒక కొండను మనం పట్టుకున్నాం.

ఆరఖాన్ రంగం

ఆరఖాన్ రంగంలోగాని కలడాన్ రంగంలోగాని విశేషమైన మార్పేమీ లేదు. లాబావా పశ్చిమాన దీర్ఘశత్రుదాడి నొకదాన్ని మనసేనలు తిరుగగొట్టినయి తరువాత రాత్రంతా గూనా అక్కడక్కడ శత్రుసేనలతో తలపడుతూనే వున్నాం.

2 వ పేజీ చూడుడు

గాంధీ పటము రూ 1605

బెంగాలు క్షామనివారణ నిధి : కస్తూరిబాయి స్మారకనిధి

సూరతు, మే 23:

బెంగాలులోని క్షామమును నివారించుటకై ద్రవ్యసహాయము చేయవలసినదిగా వంగ విజ్ఞాన మండలితరపున బినాయిరాయిగారు నేటి సాయంకాలం సూరతునగరంలో ఉపన్యసించిరి.

బెంగాలు రాష్ట్రములో క్షామబాధ తొలగిపోయినదనటకు వీలులేదు. క్షామ పీడితులైన బెంగాలు ప్రజల సహాయార్థమై భారతదేశంలోని మిగిలిన ప్రాంతాల వారందరూ సహాయము చేయవలసియున్నది. కట్టుబట్ట లేక అల్లాడుచున్నవారికి వస్త్రదానము చేయవలసియున్నది. తినటకు తిండిలేనివారు తండోపతండములు గానున్నారు. అట్టివారికి అన్నదానం చేయవలెను. చేతిపనులు ఇతర వృత్తులు గోల్పోయినవారికి ఉపాధులను చూపించవలసియున్నది.

గుజరాతురాష్ట్రంలో ఇప్పుడీ వంగ విజ్ఞాన మండలి వసూలుచేసే ద్రవ్యంలో నూటికి 10 వంతు పైకం కస్తూరీబాయి స్మారక నిధికి ఇవ్వబడునని బినాయిరాయిగారు ప్రకటించిరి.

వర్ణకుటివద్ద గాంధిమహాత్ముడు సాయంకాలం భగవత్ప్రార్థన చేయుచున్నట్లుగా చిత్రింపబడిన ఒక పటము బహిరంగ సభలో రూ 1605 లకు వేలము వేయబడెను.

సభలో సర్దారు పృథివీసింగుగారు కూడా ఉపన్యసించారు.

గాంధిజీకోర్కె : ప్రభుత్వనిరాకరణ

న్యూస్ క్రానికల్‌కు మహాత్ముని ప్రకటన పంప అధికారుల ఆక్షేపణ

జుహూలో గాంధిజీ దైనందిన కార్యక్రమంలో నూలుతీయడం ఒకటి:

ప్యారిలాల్ ప్రకటన

బొంబాయి, మే 24:

గాంధిజీ విషయమై లండనుకు పంపదలచిన ప్రకటనను సెన్సార్ చేసి కొంత తీసివేసే ప్రయత్నం చేయమని అధికార్లు హామీ ఇవ్వలేదు. గనక పంపడానికి వీలు లేక పోయిందని గాంధిజీ కార్యదర్శి ప్యారిలాల్ నేడొక ప్రకటనలో ఈవిధంగ తెలియజేస్తున్నాడు.

"న్యూస్ క్రానికల్ పత్రిక విదేశాంగ వ్యవహార సంపాదకుడు ఇలా తంతి కొట్టాడు" గాంధిజీ విడుదలవార్త విని ఆంగ్లమిత్రులు ఆనందిస్తున్నారు. ఆరోగ్యం తిరిగి ఆయన కోలుకొంటాడని ఆశిస్తున్నాము. ఆయన నిర్బంధసమయంలోని సంఘటనలు, గాంధిజీ చేయదలచిన ఏదైనా ఒక ప్రకటన దయచేసిపంపేది భవిష్యత్తు ఆశాజనకమని ఆయన ఏమైనా సూచిస్తున్నారా? మిత్రులకు సందేశమేమైనా ఇస్తారా? 500 మాటలు తిరిగి కేబిల్ చేయడానికి ముందుగా డబ్బు చెల్లించాము"

దానిపై గాంధిజీ నన్నిలా ఆదేశించాడు. "అధికార్లు నీవు పంపే సందేశాన్ని సెన్సార్ చేసి కొన్ని భాగాలు తీసివేయమని హామీఇస్తేనే. నీవు దానిని పంపివలసింది" ఆబోరకు నేను అధికార్లకు ఉత్తరంవ్రాశాను. పల్లకొదని సమాధానం వచ్చింది. అధికార్ల ఇబ్బందులను గాంధిజీ ఎఱుగును. కాని సెన్సారుచేసి కొన్నిభాగాలు తీసివేసిన సందేశంవల్ల ప్రయోజనం లేదని ఆయన ఉద్దేశం.

జగన్నాటకసూత్రధారి గాంధిజీ

గాంధివైస్రాయిలసమావేశం జరూరుగాజరగాలి

లండను, మే 23:

పార్లమెంటులోని కార్మికపక్ష సభ్యులు కొందరు భారతదేశములో ప్రభుత్వము వారొక సమాధాన పద్ధతిని వెంటనే అవలంబించి రాజకీయ ప్రతిష్టంభనమును తొలగించవలెనని ఇండియా కార్యదర్శికి విన్నవించి యుండిరి. అందుప ఇండియా కార్యదర్శి ప్రత్యుత్తర మొసంగియుండెను. ఇండియా కార్యదర్శి యొసంగిన జవాబును గూర్చి ప్రస్తావిస్తూ విలియం కొవ్ గారు రాయిటర్ ప్రతినిధితో యీ క్రింది రీతిగా చెప్పిరి:

భారతదేశ సమస్యా పరిష్కార విషయంలో ఇండియా కార్యదర్శియగు ఎమెరీ గారితో సంప్రతించడం చాలా శోచనీయంగా ఉంది. ఆ విషయంలో ఆయన చెప్పిన జవాబు చూస్తే, ఇటీవల పార్లమెంటులో జరిగిన చర్చల సందర్భమున ఎమెరీ తత్వమును గూర్చి పెథిక్ లారెన్స్ గారు చెప్పిన వాక్యములు నిజమని ఋజువగు చున్నవి. ఇంగ్లాండులోని మన్న రాజకీయ వ్యవహారవేత్తలు, అధికారులైనప్పటికీ, అనధికారులైనప్పటికీ, భారతదేశ వ్యవహారములలో వేలు పెట్టి రిద్దబోవుట చాలా పెద్ద అపచారం. ప్రస్తుత లోకవ్యవహార సమస్య యంతయును, భారతదేశసమస్యపై ఆధారపడియున్నది. అందులో కథనడిపించే ప్రధాన వ్యక్తులను పేర్కొనవలెనంటే, గాంధిజీని, వైస్రాయిని మూల విరాట్టులుగా పేర్కొనవలసియున్నది. ఈ ప్రపంచ నాటకమున కంతకు ముఖ్యపాత్రధారులైన గాంధీజీయున్నూ, వైస్రాయియున్నూ సమావేశమై సంప్రతించుకొనుటకు అవకాశ మొసంగవలెను. అది చాలా ముఖ్యం. గాంధీజీ లేకుండా వ్యవహారం ఏమిన్నీ ఫలియింపలంకారు అయన యీ జగన్నాటకమునకు సూత్రధారి. ఆయన వేసినప్రభువుతో మాట్లాడాలి. ఈ చిక్కులు అవ్వకు విడిపోవాలి. భారతదేశంలో బ్రిటిషువారి తరపున మాట్లాడవలసినవాడు వేసిన ప్రభువు, కనుక ఆయనతో గాంధీజీ మాట్లాడాలి. ఈ సమావేశం జరూరుగా జరగాలి. ఈ సమావేశం జరిగేటంతవరకు, యిక్కడ ఇంగ్లండులో ఉన్న మనము సౌమ్యసమాధాన పరిష్కారమునకు అవరోధములనుగాని వైమనస్యములనుగాని కల్పించకుండా ఉండవలెనని మనవిచేయుచున్నాను.

విలియం కొవ్ గారు పార్లమెంటులో కార్మికపక్షసభ్యులు. అంతేగాక, భారతదేశస్వాతంత్ర్యమును గౌరవించే అంతర్జాతీయమండలికి విలియం కొవ్ గారు ప్రెసిడెంటుగా వ్యవహరిస్తున్నారు.

'మోయలేనంత బరువును బ్రిటన్ నెత్తిన వేసుకున్నది'

ఇంగ్లండుకు మేల్కొల్పు : కీన్స్ హెచ్చరిక

లండను, మే 23:

ప్రపంచ ఆర్థికనిధి స్థిరకరణ విషయం నేడు ప్రభువులసభలో చర్చకురాగా లార్డు కీన్స్, లార్డునాథాన్, వైకౌంట్ సైమన్ గారలు దానినిగూర్చి వివిధంగా వ్యాఖ్యానించారు.

ఈ సందర్భంలో ఇండియాకు బ్రిటను బాకీపడివున్న స్టెర్లింగ్ నిల్వల విషయమై లార్డు నాథాన్ ఇలా ప్రకటించారు: "యుద్ధం ముగిసే నాటికి స్టెర్లింగు నిల్వ 200 కోట్ల స్టెర్లింగు అవుతుంది. ఇందులో దాదాపు సగం ఇండియాకు బాకీగా చెల్లిపోవలసి వుంటుంది. మరి ఈ నిల్వలను వినియోగంచేసేపద్ధతి మనం నిర్ణయించుకున్న ఒకపద్ధతిప్రకారం జరగవలెను. లేకపోతే దీర్ఘమైన ఆర్థికస్కీములను మనం అమలు జరుపలేము."

బ్రిటను తీర్చవలసిన బాకీలను గుర్తించి లార్డుకీన్స్ ఈ విధంగా ప్రకటించాడు: "తాత్కాలిక అవసరంకోసం, ముందు జాగ్రత్తలు చాలాపరకు వదిలేసి ఈ నాడు బ్రిటను వ్యవహారం సాగిస్తున్నందువల్ల ఉత్తరోత్తరం బ్రిటను ఏంత శ్రమపడవలసివస్తుందో దేశీయులు ఇతోధికంగా గమనించడం ముఖ్యమని నా భావం. మన శక్తికి మించి మనం ఈ యుద్ధంలో వ్యవహారం కొనసాగించాము. అందుచేత యుద్ధానంతరం మనపైబడే భారాన్ని మోయగలిగేశక్తి మనకు వుండేటట్లు చూచుకోవలెను."

నిధిస్థిరీకరణవిషయమై లార్డు కీన్స్ ఇట్లన్నాడు: "ఈ విధానపు తాత్పర్యం చూడగా, ఇది బంగారు ప్రమాణం విధానానికి చుక్కదురుగా వున్నది. ఇదివరకే మనం బంగారప్రమాణాన్ని దేశంలో తీసివేశాము. దానిని ఈ విధానం అమోదిస్తున్నట్లే ఏర్పడుతున్నది. వివిధ కరెన్సీలను బంగారంలో విలువకట్టి, లెక్కతేల్చుకుంటామని అనడంలో అదే అర్థం. నిధి మొత్తం 250 కోట్ల స్టెర్లింగు అందులో బ్రిటనుభాగం 22 కోట్ల 50 లక్షలు అవుతుంది. కడకు బ్రిటనదగ్గర వుండగల నిల్వలకు ఈ మొత్తం రెండురెట్లు కావచ్చును."

"దేశంలో కరెన్సీ ప్రయోజనానికి అనుగుణంగా, అంతర్జాతీయ వ్యాపార పరిధి నిర్ణయం కావడం, స్టెర్లింగ్ ఏరియాలో కొంతకాలంవరకు అత్యావసర చర్యల ప్రయోజనం గుర్తింపు మంచిదే. ఇంతేగాక సామ్రాజ్య దేశాలన్నిటికీ, మరికొన్ని దేశాలకూ ఆర్థిక విధానములలో లండన్ నగరం సాంప్రదాయికంగా సూత్రధారి. ఇకమీద కూడా ఈ లంకె వీడకుండా వుండడం అవశ్యం."

నెమ్మది నెమ్మదిగా ఆరోగ్యం అభివృద్ధి

బొంబాయి, మే 24:

"గాంధిజీకి నిన్న విశ్రాంతి లభ్యమైంది. ఆయన ఆరోగ్యంలో అభివృద్ధి అతి నిదానంగా వుంటున్నది. ఆయనకు దేశంలో గల నిర్వాకశక్తి అతి స్వల్పం. ఏమాత్రం ఆయనకు భారం ఇవ్వకు ఎక్కువైనాసరే, తిరిగి ఆయన కోలుకోడానికి చాలా కాలం పడుతుంది". అని డాక్టర్ గిల్డర్, సుశీల నాయర్ గార్లు ఒక ప్రకటన చేశారు.

సరిహద్దుగాంధి

పెషావరు, మే 23:

సరిహద్దురాష్ట్రముల గాంధి యనబడు ఖాను అబ్దుల్ గఫూరుఖానుగారి దేహస్థితిని పరిశీలించుటకై సరిహద్దురాష్ట్ర ప్రభుత్వమువారు డా॥ కాంఘరుగారిని పంపిరి. డా॥ కాంఘరుగారు పరిశీలించి గవర్నమెంటుకు పంపిన నివేదికలో యీ క్రింది రీతిగా వ్రాసిరని తెలియుచున్నది.

అబ్దుల్ గఫూరుఖానుగారికి నోటిలో అమర్చబడియున్న కృత్రిమ దంతములు వరుస క్రొంత సడలిపోయియున్నవి ఆ పలువరుసను తీసివేసి వెంటనే కొత్త పలువరుసను బిగించవలసియున్నది. ఇంతకు తప్ప వారికి మరేమియు ఆరోగ్యభంగము కలుగలేదు.

ఆంజియోవద్ద మిత్రవిజృంభణ

అక్వినోపాంటికార్వోరోడుపై అష్టమసేనపురోగమనం

లండను, మే 23: ఆంజియో బీచ్ హెడ్ వద్ద మిత్రసేనలు విజృంభింప మొదలిడినవనియు, హిట్లరులైను మధ్యభాగమున అక్వినోపాంటికార్వోరోడుపై తీవ్రపోరాటం సాగించి అష్టమసైన్యం సేనలు కొంత దూరం ముందుకు చొచ్చుకొని పోయినవనియు, పికోనగరాన్ని జర్మనులు ఖాళీచేసిరని నేటిదినం యుద్ధరంగంనుండి వచ్చినవార్తలలో ముఖ్యమైనవి.

నేటిదినం ఆంజియో బీచ్ హెడ్ వద్ద అయిదవసైన్యం విజృంభణ మరల ప్రారంభమైనది. కొన్ని గంటల కాలం మిత్రసైనికులు శత్రువులపై అగ్నివర్షం కురిపించిన పిమ్మట పురోగమనం ప్రారంభించినవి. సిస్టర్నలిటోరియ ప్రాంతాలలో తీవ్రయుద్ధం చెలరేపుచున్నది. సేనలకు ముందుగ మిత్రవిమానాలు ఆకాశమార్గాన విహారంచేయుచు మిత్రసేనలను రక్షించుచుండెను. ఆంజియోప్రాంతాన ప్రారంభమైన దాడి ఇటలీయుద్ధంలో నూతన ఘట్టాన్ని ప్రారంభిస్తున్నదని సైనిక వ్యాఖ్యాతలు అభిప్రాయం తెలుపుచున్నారు. ఈ ప్రాంతంలో మిత్రవిమానాలు సిస్టర్నమండి పోవు రైలుమార్గము ప్రాంతమున నున్న జర్మనుసేనలపై బాంబులను వేసి అధికమగు నష్టం కలుగజేసినవి.

అష్టమసైన్య విజృంభణ

ఆంజియోవద్ద మిత్రసేనల విజృంభణ ప్రారంభమైన విధమునే హిట్లరులైను మధ్యభాగమును విచ్ఛిన్న మొనర్చ అష్టమ సైన్యం నేటిదినం గొప్ప పట్టుదలతో యుద్ధం ప్రారంభించినట్లుగ వార్తవచ్చినది. అక్వినోపాంటికార్వోల మధ్య యుద్ధం మిగుల ఘోరముగ నుండెను. ఒకటిన్నర గంటలకాలము మిత్రసేనలు శత్రువుపై అగ్నివర్షం కురిపించి అక్వినోపాంటికార్వోలమధ్యనున్న రక్షణలను విధ్వంసమొనర్చి అచ్చటనున్న రోడుపై కొంత దూరం చొచ్చుకొనిపోయినవి. ఈ విధంగ పురోగమనం సాగిస్తున్న సేనలకు ముందుగ మిత్రవిమానాలు తిరుగుచుండెననియు, రోము నగరమునకు ఈవల 50 మైళ్ల విస్తీర్ణముగల ప్రదేశముపై మిత్రవిమానాలు దాడులుసలిపి బాంబులు వేసి అత్యధికమగు నష్టం కలుగజేసినవనియు నేటిదినం వచ్చిన వార్తలు తెలుపుచున్నవి.

అయిదవ సైన్యం సేనల ఒత్తిడి ఫలితంగ జర్మనుసేనలు పికోనగరాన్ని ఖాళీ

(4-వ పేజీ చూడుడు)

గాంధిమహాత్ముని చిత్రపట రచన

పోలెండు చిత్రకారుని ఆగమనం

బొంబాయి, మే 23:

గాంధిమహాత్ముడు సాయంకాల సమయమందు భగవత్ప్రార్థన చేయుచున్నసమయం వారితోకలిసి సెనిక్స్ గారుకూడా ఒక గంట 15 నిమిషములకాలము గడపి మహాత్ముడు ప్రార్థన చేయుచున్న విధమును చిత్రించుచు ఒకబొమ్మను గీసెను. సెనిక్స్ పోపొలాస్కీ గారు పోలెండు దేశీయులు. యుద్ధరంగ చిత్రములను రచించుటలో చాలా ప్రవీణులు. ఈ ప్రపంచ సంగ్రామములోని వివిధరంగముల చిత్రములను రచించుటకై వీరు నియమింపబడిరి. యీ సంవత్సరారంభములో వీరు ఇంగ్లాండునుండి బయలుదేరి, సైనాకు బర్మాకు వెళ్లిరి. ఢిల్లీకి విచ్చేసిరి. వీరు త్వరలోనే ఇటలీకి పోవుచున్నారు. బర్మాలోను ఇండియాలోను ప్రజల జీవితమును ప్రదర్శించే చిత్రములను అనేకము వీరు చిత్రించారు.

మహాత్ముడు బలహీనస్థితిలో ఉన్నప్పటికీ జి. యల్. మెహతాగారి కుమార్తెను చూచి వచ్చుటకై వెళ్లెను. ఆమె మూలవ్యాధిచే బాధపడుచుండుటవల్ల చూచుటకై వెళ్ళెను. మహాత్ముని స్వహస్త సంతకము కావలెనని ఆమె అడిగితే అందుకై తనకు దక్షిణ యివ్వవలెనని మహాత్ముడు సరసోక్తిగా అన్నాడు.

న5. రాధాకృష్ణన్ గారు

మదరాసు, మే 24:

సర్. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు కలకత్తానుండి యీ వారం ఉదయం చెన్నపురికి వచ్చారు.

నూతన రక్షణశ్రేణి

నిర్మించుటకై హిట్లరు ఉత్తరువు

జూరిచ్, మే 23:—ఆస్ట్రియా సరిహద్దులవద్ద నూతన రక్షణ శ్రేణిని నిర్మింప హిట్లరు ఉత్తరువొసగినట్లు జర్మనులు డిజెనిలిపత్రిక వ్రాయుచున్నది.

బాల్కను రాజ్యాలలో దీర్ఘకాలం తమ ఆధిక్యతను జర్మనులు నిలుపుకొనజాలరని జర్మని సైనికాధికారులు అభిప్రాయం తెలిపినయీయు, అందుచే ఆస్ట్రియా సరిహద్దులవద్ద చక్కని రక్షణల నేర్పరచి జర్మని రాష్ట్రాన్ని సంరక్షింప హిట్లరు తలచినట్లుగ ఈ పత్రిక వ్రాయుచున్నది. హంగేరి జెకోస్లోవేకియా సరిహద్దులవద్ద లీక, ఛే, మొరవనదులపై రక్షణలు నిర్మింపబడుచున్నట్లు తెలియుచున్నది.

ఐరోపారక్షణ సమస్యలగూర్చి నేటిదినం మార్షలు రన్సుటెడ్ గారు మార్షలు రోమెలుగారితో సంభాషణలు జరిపినట్లు విషీ రేడియో ఒకవార్త ప్రకటించినది.

గాంధి - జయకర్ సంప్రదింపులు

ప్యారిలాల్ వివరణ

బొంబాయి, మే 24:

గాంధి - జయకర్ సంప్రదింపు సమాచారాన్నిగూర్చి ప్యారిలాల్ ఇలా ప్రకటిస్తున్నాడు: "ఇందులో రహస్యమేమీ లేదు. మహాత్మాగాంధికి డాక్టర్ జయకరు చాలకాలంగా సహచారి. జయకర్ గారు గాంధిజీకి గౌరవపాత్రులు. పండిత మాలవ్యా, వైటానరబిల్ శాస్త్రి, సర్ సప్రూగార్లను వలెనే జయకర్ గారినీ మహాత్మాగాంధి సలహా అడుగుతున్నారు. ఆన్నితావులలోనుండి వీలైనన్ని సింగతులను తెలుసుకుని చెప్పమని గాంధిజీ నన్ను నిర్దేశించాడు. నా శాయశక్తులా నేను ఆ పని చేస్తున్నాను.

"దీనినిబట్టి ఊహాగానం చేయకుడ్డి పత్రికలను, ప్రజలను హెచ్చరిస్తున్నాను. తమ విడుదలపై ప్రభుత్వం ఏమని ప్రకటించిందో, అదే రూఢిగా గాంధిజీ విశ్వసిస్తున్నారు. కామన్సుసభలో చెల్లడయినట్లు, తమ విడుదల తాత్కాలికమైనదనీ, దానికి రాజకీయ ప్రాముఖ్య మేమీ లేదని మహాత్ముని విశ్వాసం కూడాను."

మహాత్మునకు రాజాగోపాలాచారి గారి లేఖ

మహాత్ముని ఆరోగ్యం ఎట్లా ఉన్నదో తెలియ గోరుచున్నాననియు మహాత్ముని కలిసికొని మాట్లాడుటకు సందర్భపడునేమో తెలియగోరుచున్నాననియు రాజగోపాలాచారిగారు మహాత్మునకు ఒక లేఖ వ్రాసిరి అందుకు ప్రత్యుత్తరంగా మహాత్ముడిట్లు వ్రాసెనని తెలియుచున్నది.

"నా ఆరోగ్యం క్రమక్రమంగా బాగుపడుచున్నది. ఆరోగ్యం బాగా ఏర్పడగానే మీకు నేను కబురుచేస్తాను."

పశుసంరక్షణ: ప్రభుత్వయత్నం

(స్వకీయవిలేఖరి)

న్యూఢిల్లీ, మే 23:

ఒకరాష్ట్రంనుంచి మరొకరాష్ట్రానికి పశువుల రవాణా విషయమై ఇక్కడ పరిశీలన జరుగుతున్నది. ఇటీవల పశువుల రవాణాపై మద్రాసు, బీహార్, సంయుక్త రాష్ట్రాల ప్రభుత్వాలు ఆంక్ష విధించేదనికి దీనికి ఆభ్యంతరం ప్రకటిస్తూ బెంగాల్, తిరువాన్కూర్ ప్రభుత్వాలు కేంద్రప్రభుత్వానికి తెలియజేసినవి. రాజపుటానా, మైసూరు సంస్థానాలు తమ సరిహద్దులలోనుంచి పశువుల రవాణాను నిషేధించినందువల్ల మద్రాసు, బీహారు, సంయుక్తరాష్ట్ర ప్రభుత్వాలు ఆంక్షలు విధించవలసివచ్చిందని విచారించగా తెలియవచ్చింది.

అసలు ఈ పశుసమస్య ద్వివిధం. వ్యవసాయానికి కావలసిన పశుసంరక్షణ ఒక అంశం. కసాయిఅంగడికి తోలే పశువుల సంగతి మరొక అంశం. ఈ రెండంశములందూ, తమ ప్రక్కనున్న రాష్ట్రములకూ, సంస్థానాలకూ దెబ్బ తగలని విధంగా వివిధరాష్ట్రీయ, సంస్థానప్రభుత్వాలు తమ పశుసంరక్షణపాలసీని దిద్దుకొనేటట్లు చేయవలెనని కేంద్రప్రభుత్వ ప్రయత్నం.

నూనె సమస్య

నూనె తీసే గింజలపంటసమస్య ఒకటి, ఇదే విధంగా రాష్ట్రాలకు, కేంద్రానికి ఆరోగ్యకరభావం లేక బాధాకరంగావున్నది వ్యవసాయశాఖ ఎంతసేపటికీ ఆహారోత్పత్తిని అధికంచేసే ప్రయత్నంలో నిమగ్నమై వుంటుంది. వేరుసెనగ సంగతి, ఉదాహరణానికి చూడండి. మొదట దీని ఉత్పత్తిని తగ్గించవలసినది. మళ్లీ హెచ్చించవలసివచ్చింది దానిని కొంత ఎగుమతి చేయవలసివున్నది. వనస్పతి తయారుచేయడానికి అది అవసరం. దేశంలో ఈ నేయి వాడుకలో వున్నది.

వివిధశాఖలు కలిసి సమాలోచించుకుని కార్యక్రమాన్ని కొనసాగించవలెనని ఇదివరకు జరిగిన ప్రయత్నం విఫలమైనది. సమైక్యవిధానం అమలు జరుగగల పద్ధతి మరొకటి ఏర్పాటు కావలసివున్నది.

WANTED

WANTED 300 CANDIDATES desirous of jobs in Railways. Monthly Scholarship & Uniform. Rail fare paid. Apply with stamp to:- The Superintendent, Railway Training School, Ambala City.

EDUCATIONAL

WANTED FOR SRI SARAbhayya Gupta's Hindu High School, Sattenapalle, Guntur District the following Telugu knowing teachers:—
(1) History L. T., or B.Ed.,
(2) Geography L. T., or B. Ed.
(3) Mathematics L. T.. or B. Ed.
(4) Physics L. T., or B. Ed.
(5) Telugu Pandit.
(6) Hindi Pandit.
(7) Commercial Instructor to teach book-keeping and Typewriting.
(8) Physical Training Instructor.

Decent salary will be paid according to qualifications and previous experience. The vacancies are permanent. The selected candidates must be prepared to join duty on 1st July 1944. Applications with testimonials should reach the Head Master on or before 5th June 1944.

కావలెను

కాకినాడ మునిసిపాలిటీ, కాకినాడ.

మునిసిపల్ మహమ్మదీయ పాఠశాల

పాఠశాలలో ఒక టీచరు ఉద్యోగమునకు నెలకు రు 8-8-0 లు హెచ్చుగ్రేడల అలవెన్సుతో 20-½-24-2/2-30 స్కేలు మీద ఒక హైయర్ గ్రేడ్ ఉర్దూ ట్రేయినింగుఅయిన ముస్లిం మిస్ట్రెస్ కావలెను. ఉద్యోగము ఖాయమగుటకు అవకాశము కలదు. ప్రతి దరఖాస్తుతో రు. 1 పోస్టల్ సర్టిఫికెటుగాని లేక మణిఆర్డరుగాని పంపవలెను. దరఖాస్తులు 1-6-44 లోగా కమీషనరుగారికి చేరవలెను.

కే. ఆర్. చౌదరి,
కమీషనరు

నోటీసు

ఇదిమూలముగా సమస్తమైన వారికి తెలియజేయునదేమనగా నాభర్త గారయిన దోనెల్లి సత్యనారాయణగారు పా॥ పల్లంట్లు సుమారు 2 మాసములనుండి మతి స్థిమితములేకుండా వుండివున్నారు. ఆయనవల్ల ఎవరయినను క్రియదస్తావేజులు గాని, ప్రోనోట్లుగాని, మరి ఏ విధమైన వస్తావేజులు వగైరాలుగాని వ్రాయించుకున్నయెడల అట్టి దస్తావేజులు వగైరాలు ఏమిన్నీ వారి ఆస్తులనుగాని, వారినిగాని, భయిందు చేయనేరవనిన్నీ, చెల్లవనిన్నీ, ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

పల్లంట్ల, 9-5-44 } భట్లు, దోనెల్లి సుబ్బమ్మ.

వేలము నోటీసు

విజయనగరం సంస్థానం చీపురుపల్లి తాణా పాతకుంకాం, కొత్తకుంకాం గ్రామములలోని సుమారు యి॥ 94-00 లు పర్మితిగల బంజరుమాములు సాగుహక్కు క్రిమియమునకు శ్రీ విజయనగరం ఎస్టేటు కలక్టరు వారి చే, చీపురుపల్లి మకాంలో 2-6-44 దీని మధ్యాహ్నం 3 గంటలకు బహిరంగముగా యాలం చేయబడును. పూర్తి వివరములకు చీపురుపల్లి తాణా అమీనుగారికి వ్రాసిన తెలియగలవు.

యాలంభూముల వివరం

పాతకుంకాం. యి॥ 72-73 సెంట్లు బంజరు.
కొత్తకుంకాం. యి॥ 21-27 సెంట్లు బంజరు.

(సం) కె. యస్. అనంతరామన్,
వి. సి. యస్. ఎస్టేటు కలెక్టర్. 18-5-44.

ఘనసారచందిని

ఎరుపు, పసిమి, తెలుపుగల శరీరము, మూత్రపు మంట, స్త్రీల కుసుమవ్యాధులకు పథ్యాయుధం. అనుపానమునకు చందిని అత్తరు సహా పెట్టు రు. 2-1-0. పోస్టేజి రు. 0-9-0.

పి. శి. ఏ. అందు కంపెనీ,
ఆయుర్వేద సమాజం, పెరిచేపి, నెల్లూరుజిల్లా.
మదరాసు బ్రాంచి:—7, పీకుమొదలితెరువు, జార్జిటౌన్, పెట్టి టాక్ ఎదురుగ.

HONEY
Naturestonic
FOR YOUNG & OLD
PLANTERS COFFEE PROPAGANDA
GUNTUR. BRANCHES ALL OVER ANDHRA

గంటల పంచాంగం

తారణ సం॥ జ్యేష్ఠ శు॥ తృతీయ
1944 సం॥ మే 25 గురువారం

శు॥ తృ ప 11 17 అర్ధరా 20 శర్వరి దా 6-11 మి.

శు॥ చవితి మే 26 శుక్రవారం

శు॥ చ ప 11 51 పుర సా 6-42 శోభకృత్ ఉ 7-43 కు.

ఆంధ్రపత్రిక
తారణ సం॥ జ్యేష్ఠ శు॥ తృతీయ
గురువారము

ప్రజల ఇబ్బందులు

ఈ నెలాఖరులో కొన్నిచోట్లా, జూన్ నెలారంభంలో మరికొన్నిచోట్లా, మొత్తంమీద తెలుగు దేశంలోని ముఖ్యపట్టాల్లో అంతటా బియ్యం రేషనింగు అమలు జరపటానికి కావలసిన సన్నాహాలు యావత్తూ అధికారులు పూర్తి జేసినట్టు వివిధప్రాంతాలనుండి మా విలేఖరులు తెలియజేస్తున్నారు. ధాన్యానికి గరిష్ఠ ధరలను నిర్ణయించడంలో స్థానికాధికారులు ఉత్పత్తిదారుల సాధిక బాధకాలను యోచించకపోవటం వల్ల పరిసమృద్ధిగా పండే కృష్ణా గుంటూరు మొదలైన జిల్లాల్లోనే బియ్యం దొరకక ప్రజ లెంత యిబ్బందుల పాలైనదీ ఇటీవలనే అనుభవంలోకి వొచ్చింది. సమయం మించకుండా అధికారులు తమ పద్ధతులు కొంతవరకు సవరించుకోటంచేత పరిస్థితులు విషమించలేదు. ఇందుకు సంతోషించవలసిందే. కాని, రైతుల దగ్గిర నుంచి ధాన్యం సేకరించే విషయంలో అధికారులు అవలంబిస్తూన్న పద్ధతు లంత సంతృప్తికరంగా వున్నట్టు కనిపించదు. వ్యవసాయ ఖర్చులకింద ఎకరాకు ఎన్ని బస్తాలు మినహాయించాలో, మనిషి ఒక్కింటికి ఏడాది కెన్ని బస్తాలధాన్యంమినహాయించాలో, ఏ రైతు ఎంత ధాన్యం అమ్మకం చెయ్యాలో, నోటీసందిన ఎన్నిరోజుల్లోగా ఆ ధాన్యం మిల్లుకు అందజేయాలో ఈ మొదలైన విషయాలను నిర్ణయించడంలో అధికారులు రైతుల కష్టసుఖాలను పూర్తిగ విచారించినట్టు తోచదు. మేనివరకే సూడంటినట్టు, ఇలాంటి విషయాల్లో స్థానికోద్యోగులు ఆ యాప్రాంతాల్లోవుండే రైతు ప్రతినిధులతో సంప్రదించి, వారి కొరతలను గుర్తించి అటుతరువాతనే తెగిన ఉత్తరువులు చేయడం సబబైన పద్ధతి. ఇందువల్ల అధికారులకు రైతుల సహకారం లభించి, రేషనింగు ఏర్పాట్లు బహుదుఃఖకులు లేకుండా నడిచిపోతవి.

జిల్లాలలో జనసామాన్యానికి కోటా నిర్ణయించడంలో కూడా అధికారులు ప్రత్యేక స్థానికావసరాలను గుర్తించినట్టు తోచదు. మదరాసు ప్రమాణాన్ని బట్టీ ఎక్కువ పట్టణాల్లోకూడా బియ్యం కోటా నిర్ణయించబడిందనే భావం ప్రజల్లో వ్యాపించింది. చిన్నచిన్న బస్తీలలోనూ, పల్లెటూళ్లల్లోనూ కూలినాలిచేసి జీవించే పాటకజనం ఎక్కువ కాయకష్టంచేసే వాళ్లు కాబట్టి, మద్రాసు వంటి పెద్ద పట్టాల్లోవుండే నాగరికులకంటె మూడు పూటలూ సమృద్ధిగా భుజిస్తారు. రోజంతా పనిచేసి, కడుపారా అన్నంతప్ప కాఫీ మొదలైన ఇతర పానీయాలను అలవడని ఈ కార్మికజనానికి అర్ధశేరు బియ్యం చాలక పోవడంలో ఆశ్చర్యం లేదు. అందుచేత అధికారు లీవిషయంలో మద్రాసుకూ ఇతరపట్టణాలకూ వుండే వ్యత్యాసాన్ని గమనిస్తారని నమ్ముతున్నాము. అధికారులు ముందుగా జాగ్రత్త వహించకపోవటంచేత రేషనింగు అమలు జరగటానికి పూర్వమే అనేక ప్రదేశాల్లో బియ్యానికి కరువేర్పడుతున్నది. కడపజిల్లా జమ్మలమడుగులో బియ్యం సరఫరా తృప్తికరంగా లేదని జిల్లా కలెక్టరుగారే అంగీకరించారు. గుంటూరు జిల్లా చిలకలూరుపేటలో బియ్యం దొరక్క ముఖ్యంగా కూలినాలి చేసుకు జీవించే సామాన్యప్రజలు నానా అవస్థల పాలవుతున్నట్టు తెలుస్తున్నది. ముందే కొంచెం దూరపు ఆలోచనతో ప్రవర్తించినట్లయితే అధికారులు ఇటువంటి పరిస్థితులను నివారించవచ్చును.

ఇంకా, మార్కాపురం, నంద్యాల మొదలైన పూళ్ళల్లో టోకు వర్తకులవద్ద సరుకు నిలవవుండికూడా, అధికారులు సకాలంలో వుత్తరువులు యివ్వకపోవటంచేత చిల్లరదుకాణదారులకు గాని, ప్రజలకు గాని చక్కెర లభించడం లేదట. సరే, వారూ వీరనే భేదంలేకుండా కట్టెవేళ్లకు అన్ని ప్రాంతాల ప్రజలూ పడుతూవుండే అగచాట్లు అడగపనిలేదు గదా! కట్టెలకు రేషనింగు ప్రవేశపెట్టి ప్రయోజనమేమిటి? ధరలు నిర్ణయించి లాభమేమిటి? డిపోలకు కట్టెలు సమృద్ధిగా సరఫరా అయ్యేట్టూ, ప్రజలకు చాలినంత వంటచెరకు లభ్యమయ్యేట్టూ మాస్తేగదా రేషనింగు పెట్టినందుకు లాభం. చాలాచోట్ల ప్రజలు రెండుపూటలా వండుకోటానికి పొయ్యిలోకి లేక కట్టెలు చాలక ఒకేపూట వండుక తింటున్నట్టు వింటున్నాము. మద్రాసులో ప్రజలు కట్టెలకు పడిన అవస్థలను కండ్లార చూసిన్నీ, పూర్వానుభవంవల్లనైనా అధికారులు జిల్లాల ప్రజల కష్టాలను గుర్తించ లేకపోవటం శోచనీయం. అధికారులు ఇంతకంటె ఒకింత అప్రమత్తతతో మెలిగితేనూ, ప్రజాప్రతినిధుల సహకారాన్ని ఆశించితేనూ, ఈ చిక్కులు చాలావరకు తొలిగిపోగలవని మేమునమ్ముతున్నాము.

కేంద్ర పి. డబ్ల్యు. డి. శాఖ పునర్నిర్మాణం

ప్రత్యేకోద్యోగి నియామకం

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, మే 22:

ఇండియా ప్రభుత్వ పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు పునర్నిర్మాణం జరుగబోతున్నట్లు తెలుస్తున్నది. జైపూర్ సంస్థాన చీఫ్ ఇంజనీరు సర్ తేజసింగు మాలిక్‌గారు ఈ పునర్నిర్మాణం విషయమై ఆలోచించడానికి ప్రత్యేకోద్యోగిగా నియమింపబడ్డారు. యుద్ధం ఆరంభమైన తర్వాత సెంట్రల్ పి. డబ్ల్యు. డి. కార్యకలాపాలు ఎక్కువైనవి.

ఇదివరలో ఈ శాఖ సాగించే నిర్మాణ కార్యక్రమ వ్యయం ఒకకోటి రూపాయలు వుండేది; ఇప్పుడు 40 కోట్లవరకూ పెరిగింది. ఇదివరలో మిలిటరీ ఇంజనీర్లు చేస్తూవచ్చిన పని, ఇప్పుడు పి. డబ్ల్యు. శాఖపై పడింది. రిటైరైన పాత ఉద్యోగులు సైతం తిరిగి సర్వీసులో చేర్చుకోబడినారు.

సర్ దళాలుగారికి కార్యవర్గ సభ్యత్వము

న్యూఢిల్లీ, మే 22:

సర్ అర్దేషిర్ దళాలుగారు త్వరలో రాజప్రతినిధి కార్యవర్గ సభలో, యుద్ధానంతర పునర్నిర్మాణశాఖ సభ్యుడుగా చేరునని యునైటెడ్ ప్రెసువారికి తెలియుచున్నది. యు. ప్రె.

బడోలియో ప్రభుత్వ విదేశాంగ నీతి

అబిసీనియామాట లేదు!

నేపిల్స్, మే 23:

ఇటలీ ఫాసిస్టు ప్రభుత్వ విదేశాంగనీతి ప్రజాభ్యుదయ విరుద్ధమైన దనీ, ఫ్రాన్స్, బ్రిటన్, రష్యా, గ్రీసు, యుగోస్లావియాలూ, ఆల్బేనియాలపై యుద్ధప్రకటనలు, దండయాత్రలు ఖండనీయములనీ బడోలియో ప్రభుత్వం ఒక ప్రకటనగా వించింది. ఈ ప్రకటనలో బడోలియో ప్రభుత్వ విదేశాంగ నీతి వివరింపబడినది. ప్రపంచ ప్రజాస్వాతంత్ర్యభావం, అట్లాంటిక్ ప్రణాళికకు అనుగుణంగా అంతర్జాతీయ సామరస్య స్థాపనకొరకై ఇటలీ ఇకమీద కృషి చేస్తుందని అందులో వెల్లడి చేయడమైనది.

ఇంతకూ పైన ఖండనీయమని పేర్కొనబడిన ఫాసిస్టు ప్రభుత్వచర్యలలో అబిసీనియా ప్రస్తావనలేదు. ఇందుకు కారణం ఆ దండయాత్రలో బడోలియో స్వయంగా పాల్గొని వుండడమే. అందుచేతనే దానిని ప్రత్యేకంగా ప్రస్తావించి స్పష్టంగా ఖండించలేకపోవడం.

"మిత్రమండలితో కలిసి పోరాడవలెననే ఇటలీ దృఢసంకల్పం. సాటి మిత్రరాజ్యంగా మా ప్రభుత్వాన్ని మిత్రమండలి పరిగణిస్తుందని ఆశిస్తున్నాము" అని కూడా బడోలియో ప్రభుత్వం ప్రకటించింది.

మళ్లీ రూజ్‌వెల్టే!

అమెరికా అధ్యక్షపదవికి డెమోక్రాటిక్ పార్టీ నామినేషను

వాషింగ్టన్, మే 23:

రాయిటరు ప్రత్యేక విలేఖరి యిలా వ్రాయుచున్నాడు:—

అమెరికా అధ్యక్షపదవి ఎన్నికకు డెమోక్రాటిక్ పక్షంవారు రాబోవు జూలైలో యూజువెల్టుగారినే తిరిగి తప్పక ఏకగ్రీవంగా నామినేటు చేయుదురని యిపుడు నిర్ధారణగా చెప్పవచ్చు. అన్ని సంస్థానాల ప్రతినిధులు యూజువెల్టునే తిరిగి నామినేటు చేయుటకు నిశ్చయించియున్నారు. డెమోక్రాటిక్ పక్షంలో మరెవ్వరూ బహుశా పోటీగానిలవరు గనుక యూజువెల్టుకు నాల్గవమారు అధ్యక్షుని స్థానానికి నామినేషను తప్పక జరుగును.

రాయిటరు.

శివసముద్రం విద్యుత్ కేంద్రముపై పిడుగు

బెంగుళూరు, మే 22:

మైసూరు ప్రభుత్వమువారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:

మే 19 తేదీ సాయంత్రం 7-30 కు శివసముద్రం విద్యుత్ కేంద్రముపై పిడుగు పడుటవల్ల భవనములకును యంత్రసామగ్రికిని విశేషనష్టము కలిగెను. సదరువిద్యుత్ కేంద్రమును మూసివేయవలసి వచ్చెను. ఈ కారణముచేత మైసూరు, బెంగుళూరు, కోలారు బంగారు గనులకు అత్యవసరముగా కావలసిన విద్యుచ్ఛక్తి మాత్రమే సరఫరా చేయబడుచున్నది. విద్యుత్ కేంద్రమును మరమ్మతుచేసి, విద్యుచ్ఛక్తి సరఫరా చేయుటకు విద్యుత్ శాఖవారు సర్వశక్తుల ప్రయత్నించుచున్నారు. ఒకమాసములోపుగా కొంతవరకైనను, విద్యుచ్ఛక్తి సరఫరా చేయ కలరని ఆశించుచున్నాము.

అ. ప్రె.

కాశ్మీరంలో రష్యా వరిపంట

ఆరువారాలకు ముందే అక్కరకు వస్తుంది

శ్రీనగర్, మే 22:

కాశ్మీరానికి రష్యా వరిధాన్యం, రష్యాకు కాశ్మీరం వరిధాన్యం ఇటీవల పాలిమీరలలో బదులుకు బదులు ఇచ్చిపుచ్చుకోలు జరిగింది. రష్యా వర్షలతో నారుపోస్తే, కాశ్మీరువర్షలతో నారుపోస్తే అర్థ్యోదానికన్నా 6 వారాలు ముందరగా పొలం పంటకు వస్తుంది. రష్యా వరిపంట విస్తారంగా పండుతుంది. ధాన్యం శ్రేష్ఠమైనది కూడాను. రష్యా ధాన్యాన్ని ఇతర వర్షకాలతోచేర్చి నారుపోసి, క్రమశః రష్యా వరి నమూనాలను కాశ్మీరం వరిపంటలకు వచ్చేటట్లు చేయవలెనని కాశ్మీరు వరి పరిశోధనశాఖ కృషిచేయనిశ్చయించింది. రష్యా ధాన్యాన్ని నారు పోసి కాశ్మీరంలోని రైతులకు సప్లయి చేయుచున్నారు. వచ్చే ఆకురాలుకాలంలో (నాలుగైదు నెలలలో) రష్యావరి కాశ్మీరంలో ప్రధానంగా పంటకొస్తుంది. ఇది ఢిల్లీలోని వ్యవసాయ పరిశోధక శాఖవారి ప్రయత్న ఫలితం.

కాశ్మీరం, రష్యా ప్రక్కప్రక్కదేశాలు. (అ. ప్ర)

బర్మాయుద్ధం

1-వ పేజీ తరువాయి

శత్రువు కృతనిశ్చయం

అ. ప్రె. ప్రత్యేక విలేఖరి రేమండ్ ఒకేలే ఇల్లా వ్రాస్తున్నాడు: ఇంఫాల్ రంగాన బిషన్‌పూర్ ప్రాంతంలో తిరిగి విజృంభించటానికి శత్రువు కొత్త సేనలను ప్రయోగించాలి. ఇప్పుడు అక్కడవున్న సేనలు అట్టే బలమైనవి కావు. అందుకని 32 వ శత్రుసేనకు శత్రువు మంచికాలైన సైనికులను తెచ్చి చేర్చాడు. వాళ్లు ఇప్పుడు దెబ్బకొట్టడం మొదలుపెట్టారు. కంగ్లాటాంబివద్ద మనం రెండుమైళ్లు ముందుకు వెళ్లాం. మిట్కినాలోనూ ఉత్తర బర్మాలోనూ మిత్రవిమానాలు బాగానే విహరిస్తున్నయి. మేఘాలు, వర్షాలు వుండటం వల్ల పనికటంత జోరుగా తిరగటంలేదు

బ్రహ్మపుత్రా ప్రాంతానికి ఉపద్రవంపోయింది

కొహిమా చుట్టుపట్ల మిత్రసైనికుల పోరాటంచూస్తే బ్రహ్మపుత్రా ప్రాంతాల రహదార్లకు వచ్చిన ముప్పుపోయిందని ధృవపడింది. కొహిమాపైకి దక్షిణాన్నుంచీ, నైరృతినుంచీ తొంగిచూసే కొండలమించీ, ధనాగారపు కొండమంచీ శత్రువును తోలేశాం. ఇప్పుడు దెబ్బ కాచుకోవటానికి సర్వాయత్తమై వున్నాడు. దక్షిణానికి అడుగుపెట్టామా విరుచుకుపడదామని కాచుకూర్చున్నాడు. యీ వారం మణిపూరు రంగంలో అన్ని ప్రాంతాలకన్న పెద్దయుద్ధం జరిగింది. 7,600 శత్రువులు నిహతులయ్యారు. శత్రువుకు ఉపద్రవం వెచ్చుమీరుతోంది. మన తఫాకా వర్షాల్లోగూడా చూపించి వానికి విషమ సమస్యలు తెచ్చిపెడతాం.

యుద్ధసేనాన్లు ఏమంటారు?

"లెంటేని సేనలుగూడా మాఅశ్వర్యానికి రావటం సంతోషం. ఇక శత్రువుకు మూపస తెలిసిపోతుంది." అని స్టిల్వెల్ చెప్పాడు. మోగాంగ్ దక్షిణాన మాలూ వద్దా, మోగాంగ్‌కు 30 మైళ్లల్లోను చిండిట్లు రెండు అడ్డువేశారు. 130 మైళ్ల రంగంలో ఎక్కడబడితే అక్కడ అరతరిస్తున్నారు "స్టిల్వెల్‌తోకలసి పనిచెయ్యటం మాకు సంతోషంగానేవుంది. ఇక మా సహకారంవల్ల మంచిఫలితాలు కలుగుతాయని నమ్ముచున్నాను. శత్రువుకు సహాయంరాకుండా భామోపైనా కథా మోగాంగ్‌లమధ్య మాచిండిట్లు గట్టిగా పని చేస్తున్నారు. ముఖ్యంగా మేము వింగేట్ వరవడినే పోతున్నాం. వాడు అనుకోని విధంగా మనం వానిపై దెబ్బతీశామా అదేవాడి ఆయువుపట్టు. అడవుల్లో తిండిలేక మనసేనలు దిక్కులేకుండా పోతాయా అనుకున్న సమయాలు అనేకంలేకపోలేదు. అయినా మనసేనల స్థితి చెడలేదు. మన రేడియోవల్లా విమానాలవల్ల సమయానికి సప్లయిలు వచ్చిపడేవి." అని చిండిట్ల సేనాని లెంటేని చెప్పాడు.

ఆక్రమిత ప్రాంతాలవారి అవస్థలు

అ. ప్రె. యుద్ధరిలేఖకి గోపాల్ ఇల్లా వ్రాస్తున్నాడు: మిట్కినాసమీపంలోవున్న రాంపూర్, పామటీలు మనం పట్టుకున్నప్పుడు మనకు దక్కిన కొందరు భారతీయులవల్ల అక్కడి పాట్లు తెలుస్తున్నయి. అలెగ్జాండరు అనే క్రైస్తవ యువకుడు ఇల్లా చెప్పాడు: "మానాన్న బెంగుళూరునుంచి ఎప్పుడోవచ్చి బర్మాలో వ్యవసాయం ప్రారంభించాడు. జపానువారువచ్చి మాధాన్యమంతా దోచుకున్నాడు. మా పశువులన్నీ పొట్టకు పెట్టుకున్నాడు. నాచేత బలవంతంగా కాయకష్టం చేయించాడు. చివరకు నేనొక దగాకోరుగా మారి నానా అవస్థలు పడుతున్నాను" జేమ్సు అనేవాడు ఇల్లాచెప్పాడు: "మాదో పెద్దకుటుంబం. నేను చదువు మాని పొట్టకు పనుకోవలసివచ్చింది. మిట్కినాలో బియ్యం బస్తా 1 కి రూ. 300 లు వరకూ హెచ్చింది. ఒక్కపూట తిండివొరకి తీవ్రభోగంగా కడిపినట్టే. రెండురోజులుగా గోతుల్లో దాక్కొని ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకున్నాం. కొంతమంది భారతీయులు శత్రువుపక్షాన్ని చేరారు. సహాయపైగా వూరు విడిచిపోయారు. మిత్రసైనికులు వాళ్ళకు వున్నదాంట్లో కొంత మాకు గూడా పెట్టి కాపాడారు. ఇల్లాంటి కథ ఎన్నో!" (మిట్కినా పట్టణం పాడవు హూచుమైళ్లు దక్షిణ అక్షమైళ్లు).

యుద్ధరంగంలో వేవెల్ ప్రభువు

భారత రాజప్రతినిధి వేవెల్ ప్రభువు న్యూఢిల్లీనుంచి విమానంలో నిండెట్లగంగానికి వెళ్లివచ్చాడు. మధ్య ప్రాచ్యంలో తనక్రింద పనిచేసినవారిని, ఆనుపద్రవలను, సైనికులను చూచివచ్చాడు.

శత్రు తిరుగుడాటులు

మిట్కినా పశ్చిమాన మీనాసేనలు శత్రు తిరుగుడాటిని తిరగగొట్టి కొంచెం ముందు కదలాయి తమ స్థావరాన్ని బలపరచుకొన్నవని స్టిల్వెల్ ప్రకటన చెబుతోంది. మిట్కినాసేన మీనా నాశేనానికి, పక్కనుకి మధ్య కూర్చుంది. మిట్కినా దక్షిణాన మీనాశేనకన్న శత్రు తిరుగుడాటులను తిరగగొట్టింది. 175 మంది శత్రువులు మరణించారు. మోగాంగ్ దక్షిణాన వంతేనేలు శత్రుసేనలకు ఒత్తిడి నిస్తున్నయి. వాటా పశ్చిమాన 28 వ సేనాసేన కొంతప్రాంతాన్ని పట్టుకొంది. 22 వ సేన మోలమీనీ ప్రాంతాన శత్రు స్థావరాలను తుడిచిపెట్టింది.

యుద్ధకాలం తర్వాత కూడాత్యాగంఉండాలి

లిన్‌లిత్గో ప్రభువు హెచ్చరిక

ఎడింబరో, మే 23:

స్కాట్లాండు చర్చియొక్క సాధారణ మండలియందు లార్డు హైకమిషనరుగా నియమింపబడిన లిన్‌లిత్గో ప్రభువు(భారత దేశపు మాజీ వైస్రాయి) తన ప్రారంభోపన్యాసంలో ఇల్లా చెప్పాడు:

యుద్ధానంతరం యుద్ధరామ పత్రం వ్రాసికొనబడినతో ఏదో యుద్ధం ఖండంలోని శత్రుపీడిత రాజ్యాల ప్రజలను పునరుద్ధరించుటకై మిత్రరాజ్యాలవారు పూనుకోవలసియున్నది. ఇంగ్లీషు చానెలు సముద్రమునకు ఆవలవున్న యూరోపుఖండ రాజ్యాలన్నీ శిథిలమై జవసత్వములులేక కృశించియున్న స్థితిలో మనము మాత్రము సుభిక్షంగా వర్ధిల్లగలమా? యుద్ధకాలంలో చాలాదీక్షతో పట్టుదలతో పని చేస్తున్నాము. కాని యుద్ధం ముగియగానే ఈపట్టుదల తగ్గిపోతుంది. విశ్రాంతికోరుతూ వుంటాము. కాని యుద్ధ కాలంలో మనము యే త్యాగము మనవిధమైన కార్యదీక్షను కనపరచియున్నామో యుద్ధానంతరంకూడా అట్టి కార్యదీక్షనే వహించి పనిచెయ్యాలి. ఆటువంటి పట్టుదలతో మనము యుద్ధానంతరంకూడా పనిచేసి జీర్ణ అయిరోపాఖండ రాజ్యాలను పునరుద్ధరించుటకు పూనుకొననియెడల, అనేక పురుషాంతరముల వరకును మానవకోటియొక్క భవిష్యత్తును భగ్నముచేసినవారమవుతాము. ఈ యుద్ధమునందు మనకు విజయము లభించుటకున్నూ, యుద్ధానంతర సమస్యలను సాధింపగల్గుటకున్నూ మనము భగవంతుని సహాయమునే వేడుకొనవలెను.

రష్యా పోరాటములో మార్పేమీలేదు

మాస్కో, మే 23:

నేటి సోవియటు ప్రకటన యిలా తెలుపుచున్నది. యుద్ధరంగాలలో విశేష మార్పేమీ లేదు. నిన్నటిరోజున 14 శత్రు విమానాలు నష్టపరచబడెను. రాయిటరు

టిరాస్పోల్ వాయవ్యమున ముష్టాముష్టి యుద్ధం

మాస్కో, మే 24:

నేటిరాత్రి సోవియటు ప్రకటన యిలా తెలిపెను. టిరాస్పోల్‌కు వాయవ్యమున జర్మనులతో ముష్టాముష్టి యుద్ధం జరిగి కొందరు ఖైదీలు కొంత యుద్ధసామగ్రి పట్టుకోబడెను. స్టానిస్లావోవుకు ఆగ్నేయమున బలమైన శత్రు ప్రతిఘటనను ఒక రష్యనుదళము నెదిరించి ఒక ప్రాముఖ్య స్థానమును పట్టుకొనెను. రాయిటరు.

కాశ్మీర ప్రజలకు జిన్నా హితోపదేశం

శ్రీనగరు (కాశ్మీరు), మే 23:

అ. భా. ముస్లిలీగు ప్రెసిడెంటగు జిన్నాగారు కాశ్మీరము జమ్మూ సంస్థానములలోని మహమ్మదీయుల నుద్దేశించి హితోపదేశ మొసంగుచు పత్రికా ప్రతినిధుల సమావేశములో ఇట్లు ప్రసంగించెను:—

కాశ్మీరసంస్థానంలోని మహమ్మదీయులు అంతశ్శాఖాభేదములు లేకుండా ఏకముఖంగా ఒక్కమాటమీద వ్యవహరించాలి. ఆ విధంగా ఇచటి మహమ్మదీయులు వ్యవహరిస్తే అందువల్ల యీ సంస్థానంలోని మహమ్మదీయులు మాత్రమే గాక, తదితరులుకూడా వృద్ధిలోకి వస్తారు. ఈ సంస్థానంలో యిప్పుడున్న ప్రభుత్వ పద్ధతియే ఇంకా ఉండవలెనని హిందువులు పట్టుదల వహించి ఆటంకములు కల్పించినచో తప్ప, మహమ్మదీయు లందరును సంకల్పించినట్లయితే, ప్రజా ప్రాతినిధ్యంగల బాధ్యతాయుత ప్రభుత్వపద్ధతి యీ సంస్థానంలో నెలకొల్పవచ్చును. అధిక సంఖ్యాకులుగానున్న ఇచటి మహమ్మదీయుల అధికార ప్రాబల్యంవల్ల ఇచటి అల్ప సంఖ్యాకులను హిందువుల హస్తస్వాతంత్ర్యములకు భంగము కలుగదనే అభియుక్తాయము నిచ్చినయెడల, ఎవరిమతమును వారు అనుసరించి వర్ధిల్లుచూ ఉండవచ్చు. కాశ్మీర సంస్థానములో హిందువుల భాగం, మహమ్మదీయులభాగం అనే రెండు భాగాలుగా విభజించకలసిన అగత్యం లేదు. ఈ విషయంలో బ్రిటిషు ఇండియాతో పోలిక ఏమిన్నీ లేదు

స్వరూపనిర్ణయం లేని పాకిస్థాను

సయ్యదు అబ్దుల్ లతీఫ్‌గారి ప్రసంగం

హైదరాబాదు (సైజాం), మే 21:

ఇటీవల అఖిలభారత ముస్లిం మజ్లీసు అనే కొత్త కూట మొకటి ఏర్పాటుచేయబడింది. ఈ సంఘముయొక్క అధ్యక్షుడు పాకిస్థానుయొక్క ఆకారస్వరూపములు నిర్ధారణగా నిరూపించినవారె వ్వరూ చేరని ఆక్షేపించియుండెరు. అందుకు ప్రత్యుత్తరంగా డా॥ సయ్యదు అబ్దుల్ లతీఫ్‌గారు రిట్లు చెప్పిరి.

పాకిస్థాను అనగా ఎటువంటిదో స్వరూపనిర్ణయం స్థిరంగా చేయలేదు గనుకనే, ముస్లిములీగులో చేరుటకు మహమ్మదీయుల కందరకును సులభంగా అవకాశం ఏర్పడుచున్నది. మహమ్మదీయులుకుభారత దేశంలోని నాయకత్వభాగమందు ఈశాన్య ప్రాంతమందు స్వయంనిర్ణయాధికారంవున్న దనేవిషయమును ముస్లింలీగులో చేరిన ప్రతి సభ్యుడును అంగీకరించాలి ఈవిషయంలో మజ్లీసు సంఘాన్యతనకు సందేహముంటే ముస్లిములీగు వక్కింటకమిటీవారితో స్వయంగా మాట్లాడితే సందేహంబిడిపోతుంది. పాకిస్తాను అనేది ప్రత్యేక స్వతంత్ర రాజ్యంగా విడిపోయుండవచ్చును. లేదా మహమ్మదీయుల స్వయం నిర్ణయాను సారంగా భారతదేశంలోని మిగత రాజ్యంతో పాకిస్తాను కూడా కలిసి సమాఖ్యగా ఉండవచ్చు. ఈ రెండో పద్ధతిని ఆమోదించేవారు ముస్లింలీగులో చేరి ముస్లిం లీగులో ఉన్న తద్భిన్నాభిప్రాయాల ధోరణిని మార్చుటకు ప్రయత్నించవచ్చు.

ఏడాదిపాటు కాకినాడ మున్సిపాలిటీ రద్దు

చెన్నపురి, మే 24:

కాకినాడ పురపాలక సంఘాన్ని రద్దు చేస్తూ మద్రాసు ప్రభుత్వంవారి శాసన ఒక ప్రకటన చేశారు. గెజెటులో ప్రకటింపబడినానాటినుండి ఒక ఏడాదిపాటు ఈరద్దు అమలులో వుంటుంది పురపాలక సంఘ పరిపాలన అసంతృప్తికరంగా వుండటం, చట్టప్రకారం విధింపబడిన ఆర్థిక బాధ్యతలను, ఇతర విధులను కౌన్సిలువారు సక్రమంగా నిర్వహించలేకపోవటమే ఇందుకు కారణమట!

గాజు, పింగాణీ పరిశ్రమ

కేంద్ర పరిశోధనాలయ మేర్పరుచు నిర్ణయము

న్యూఢిల్లీ, మే 23:

ప్రభుత్వమువారి క్రింది ప్రకటన గావించుచున్నారు: గాజు, కుండలు, పింగాణి పరిశ్రమకు సంబంధించిన సమస్యలను విచారించుటకు శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధనసంఘ కార్యవర్గమువారు ఒకకేంద్ర గాజు, పింగాణీ పరిశోధనసంస్థ నేర్పరుపనిశ్చయించిరి. ఈ సంస్థ స్థాపనమునకు స్థానములు తయారుచేయుటకు డా॥ సర్ భిట్‌నగర్ అధ్యక్షతను ఒక ఉపసంఘ మేర్పరుపబడెను. స్థానములు తయారుచేయుటకు పూర్వము పరిశ్రమయొక్క ప్రస్తుత స్థితిని, ముందు అవసరమును తెలిసికొనుటవసరమని తలచి, సదరు ఉపసంఘమువారు కొన్ని ప్రశ్నావళిని తయారుచేసి, దానిని ఉత్పత్తిదార్లకు, దిసుమతిదార్లకు, వస్తువుల నుపయోగించువారికి, శాస్త్రీయ, సాంకేతిక సంస్థలకు పంపుచున్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు రైలుఛార్జీలు

న్యూఢిల్లీ, మే 22:

ఇండియా ప్రభుత్వోద్యోగుల పెలవు విషయంలో ప్రభుత్వం కొత్తసౌకర్యమును మంజూరుచేసింది. సెలవుమీదవచ్చే ఉద్యోగులకు వారివారి నివాసస్థలాలకువెళ్లి తిరిగి రావడానికి రైలుఛార్జీని ప్రభుత్వమే భరిస్తుంది. రైలుఛార్జీల మొత్తం రు 200 లకు మించి వుండకూడదు. భార్యాభర్తలకు మాత్రమే ఈఖర్చును ప్రభుత్వం ఇస్తుంది. యుద్ధసమయము అవసరపు భత్యాలు పొందేవారి. ఈ స్కీము వర్తించదు. యుద్ధభత్యాలు పుచ్చుకొనేవారు ఈ స్కీము క్రిందు గూడా వర్తింపజేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

మదరాసు హైకోర్టు కొత్త జడ్జి

న్యూఢిల్లీ, మే 23:

మదరాసు హైకోర్టు జడ్జి పదవినుండి వదలివస్తున్న న్యా॥ కృష్ణస్వామి అయ్యంగారి స్థానానికి నాల్గు క్లాసుల్ బార్ట్రోఅట్-లా (బ

పశ్చిమగోదావరిజిల్లా రైతుమహాసభ

పోతునూరులో 2-6-44 తేదీ జరుగును.

అధ్యక్షులు: శ్రీ తెలవాడ రామచంద్రారెడ్డిగారు.
ప్రారంభకులు: కట్టూరి సుబ్బారావుగారు.
చేతివర్తిత్రుల ప్రదర్శనం: శ్రీ కలగర నాగభూషణదాసుగారు, బి.ఏ.,బి.ఎల్.

కొ. బాపయ్య,
ఆహ్వానసంఘ అధ్యక్షులు.

ఎల్లప్పుడు మా స్పెషల్

శుద్ధమైన శీకాయి పొడి

వాడండి.

శ్రీ బాలకృష్ణ ఫ్లోర్ మిల్సు,

పాత తరగుపేట, : : బెంగుళూరుసిటీ.

ఆంధ్రపతితులకు అమూల్య ఉపాయనం

శ్రీ అడవి బాపిరాజుగారి హిమబిందు
ఆంధ్ర నవలాప్రపంచంలో ఒక రసబిందు
ఆంధ్రపతితులకు ఒక అమృతబిందు

ఈ నెల 24 వ తేదీనుంచి హైదరాబాద్ (చర్మస్) నుంచి ప్రచురిత మయే 'మిజాజ్'లో దైనందిన ధారావాహికంగా వెలువడనున్నది.

పతితులు ప్రతులకై జాగ్రత్తపడండి.

నోటీసు

గోదావరిపుష్కరమహోత్సవము

గోదావరి పుష్కర మహోత్సవము 12 సంవత్సరముల కొకసారి రాజమండ్రి మునిసిపాలిటీలో జరుగును. గతసారి పుష్కరము 1932 జులైలో జరిగినది. ఇప్పుడు తిరిగి ఉత్సవము 11-6-44 మొదలు 1-7-44 వరకు జరుగును. ఈ యుత్సవమునకు ప్రత్యేక రైళ్లు యేర్పాటుచేయబడు కనుక, రైళ్లు ప్రతి రోజు క్రిక్కిరిసి నడుచుచున్నవి. కనుక, యీ పుష్కరమునకు వెళ్లవలసిన ప్రజలకు మరికి సలహా యొసంగుచున్నాము.

Fort St, George. 9-5-44

C. O. COOREY,
Deputy Secretary to the Government of Madras.
Education & Public Health Dept.

వసంతకుసుమాకరము

మధుమేహము, రాచకురుపులు, జీర్ణసుఖవ్యాధులు, శుక్లనష్టము, నరముల బలహీనత, అతిమూత్రము, తెల్లకుసుమవ్యాధులకు, బాగుగ పనిచేయును. మా ఔషధము, పాశ్చాత్యదేశములయందు వాడబడి ప్రఖ్యాతి గాంచినది. 1 తులము రు. 20-0-0. కేటలాగు, సలహా ఉచితము.

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

అభివృద్ధి ప్రజాదరణ సూచకము

సౌత్ యిండియా

కో-ఆపరేటివ్ యిన్సూరెన్సు సొసైటీ లి॥

కేవలము సహకార సంస్థ.
జీవితభీమా సౌకర్యములన్ని యొసంగును.
భీమాకుగాని, ప్రాతినిధ్యానికిగాని మాతో సంప్రతించిన మీకు లాభము కలుగును.
హెడ్డాఫీసు: పో. బా. 182, మదరాసు.

ఎనామిల్ పాత్రములు

మా క్రొత్తమోస్తరు ఎనామెల్ సామాగ్రి ప్రఖ్యాతిగాంచినవి. కరగిం చుట, పోతపోయుట, ఎనామెల్ వేయుట మున్నగు పనులన్ని యు మా వడ్రుషాపులలోనే ప్రత్యేక విధానమున నిర్వర్తింపబడుచున్నది. అందుచే ఇవి ఎక్కువ అందముగా నుండి ఎక్కువకాలము పనిచేయును. సర్వసాధారణముగా వాడుకలోనుండు చట్లు, నీరుకాచే గిన్నెలు, చేతులు కడుగుకొనే గిన్నెలు పొడుగాటి గిన్నెలు, మంచినీటి కుండలు, పళ్లెములు, మూత్రవిసర్జన పాత్రలు, గరాటులు, భోజనమునకు వినియోగపడు సామాగ్రి మున్నగు వివిధ రకములు మీవద్ద దొరుకును.



KAMANI ENAMEL INDUSTRIES LTD. Kalyan. G.I.P.

క మా ని
ఎనామిల్ పాత్రములు

Agents: W. LESLIE & CO. (Bombay) LTD. Elphinstone Circle Fort, Bombay.

నిర్బంధంగా ధాన్యసేకరణ

తెనాలితాలూకాలో 10,000 బస్తాలు

రైతాంగంలో తీవ్రఅసంతృప్తి

తెనాలి, మే 23:

తెనాలితాలూకా గ్రామాలనుండి అధికారులు 10,000 బస్తాల ధాన్యం కనూంషరుచేసి తెనాలి బియ్యపు ఫ్యాక్టరీలకు సప్లయిచేసిరి. సదరు ఫ్యాక్టరీ యజమానులు రేమనింగు డిపోలకు కావలసిన బియ్యమును తయారు గావించుచున్నారు. గరిష్ఠధర విషయమై ప్రభుత్వానికి రైతు సంఘాల విజ్ఞప్తి

నిడుబ్రోలు:— ఇటీవల గుంటూరు జిల్లాలో పలుప్రాంతాల అధికారులు రైతులనుండి విచక్షణలేక ధాన్యాన్ని నిర్బంధంగా సేకరించుచున్నారనీ, ఇందువలన రైతులకు చాలా నష్టం కలుగుతూవుందనీ అఖిలభారత కిసాన్ సభ మాజీ కార్యదర్శి గోగినేని లక్ష్మీనారాయణగారు నొక ప్రకటన చేయుచున్నారు.

"ప్రస్తుతం అధికారుల ధాన్యసేకరణ చాలా అన్యాయంగా వుంది. యకరం 1 కి వ్యవసాయ ఖర్చుల క్రింద 3 బస్తాలు, మనిషికి సంవత్సరానికి 7 బస్తాల చొప్పున మినహాయించి, మిగిలిన ధాన్యాన్నంతా ప్రభుత్వపరం చేయాలని ఉత్తరువులుచేస్తూవున్నారు. వ్యవసాయ ఖర్చుల క్రింద యకరానికి 5 బస్తాలైనా ప్రత్యేకించి మనిషికి 10 బస్తాల చొప్పున వుంచి మిగిలింది రిక్విజిషను చేయుట న్యాయం

"రైతులు అధికారులకు ధాన్యం ఇచ్చేకంటే జిల్లా మార్కెటింగు ఫెడరేషను ద్వారా మిల్లు చేయించి బియ్యంగా విక్రయించుకుంటే ధాన్యం బస్తా 1 కి 11-8-0 గిట్టుకుంది. కనుక రైతులీ ప్రకారం చేసుకోవడం మంచిది అని సూచించుచున్నాను."

కృష్ణాజిల్లా రైతుసంఘం తీర్మానం

పామర్రు: కామినేని వెంకటప్పయ్యగారి అధ్యక్షతను ఇచట సమావేశమైన కృష్ణాజిల్లా రైతుసంఘ కార్యవర్గం ధాన్యం ధర విషయమై కృష్ణాకలెక్టరుగారు గావించిన ప్రకటనను చర్చించి కనిష్ఠధరగా బస్తా 1-కి 12-0-0 నిర్ణయించవలసిందని తీర్మానించింది. ఇందును గురించి కలెక్టరు గారికద్దరు రాయబారం వెళ్లుటకు కామినేని వెంకటప్పయ్య, కోవెలమూడి వెంకటసుబ్బయ్య, కామినేని వెంకటరత్నం గార్లను కోరిరి. మైనరు ఈనాములు ఇటీవల మద్రాసు హైకోర్టుతీర్పు ననుసరించి మొత్తం ఈనాముల క్రిందకు రానందున ఈనాము రైతులకు ఇబ్బందులు కలుగుచున్నవనియు, ప్రభుత్వంవారు మద్రాసు ఎస్టేటు ల్యాండు ఆక్టును సవరించ వలసిందంటూ మరో తీర్మానం చేసినారు.

తెనాలి తాలూకా రైతుసంఘ తీర్మానం

తెనాలి:— ఈ తాలూకా రైతుసంఘం కార్యవర్గ సమావేశం అంచా జగన్మోహనరావుగారి అధ్యక్షతను ఇక్కడ జరిగింది. ధాన్యం కనీసపు ధర రు 12-0-0 వుండునట్లు నిర్ణయించవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. ఆముదపు పిట్టలు ధర కంట్రోలు తీసివేసినందుకు, తమ అసమ్మతిని తెల్పుచూ మరొక తీర్మానం చేసినారు. ప్రభుత్వాధికారులు రిక్విజిషను చేసిన ధాన్యాన్ని రైతులు కో ఆపరేటివ్ మార్కెటింగు ఫెడరేషను ద్వారా, సరఫరా చేసినచో బస్తాకు ఒక రూపాయి లాభంకన్పించుచుండగా రైతులంతా ఆవిధంగా ధాన్యాన్ని మిల్లు చేయించి విక్రయం చేయుట లాభకరమని సూచించు మా మరొక తీర్మానం చేయబడెను.

నిర్బంధ ధాన్యసేకరణ

నిడుబ్రోలు, మే 20:— రావుసాహెబు చార్లెస్ యస్. జాన్ బి. ఎ. గ్రేయిను పర్చేజింగు ఆఫీసరు (బెజవాడ) గారు 14 న యిచ్చటకు వచ్చిరి. పొన్నూరు నిడుబ్రోలు రైతులవద్ద ధాన్యం ఎంత నిలవ వున్నది లెక్కలు గ్రామాధికారుల చేత తయారుచేయించి ఆ ప్రకారం ఎవరెవరి వద్ద ఎంతధాన్యం తీసుకొనవలసినది నిర్ణయించి సుమారు 100 మంది రైతులకు ధాన్యం నిడుబ్రోలు ఫ్యాక్టరీలకు గవర్నమెంటు సప్లయి నిమిత్తం బస్తాతో సహా బస్తా 1 కి రు 11-9-6 చొప్పున సప్లయి చేయమని నోటీసులు అంద చేయించిరి. నిర్ణయించిన ధాన్యంకు బదులు సగము బియ్యం ప్రభుత్వమునకు రైతులు యివ్వవచ్చునని తెలియపర్చిరి. ప్రతి రైతుకు యకరము 1 కి 15 బస్తాలు ధాన్యం పండునని యియు, ఇందుకు రైతు ఖర్చులకు మరి తినుటకు ప్రతి రైతుకు 10 బస్తాలు అవసరమనియు యీ ప్రకారం వారు వుంచుకొనవలసిన ధాన్యంగాక మిగతా ధాన్యం ప్రభుత్వమువారికి వశపర్చవలయునని యు రు యకరములలోపు భూములు గల రైతులకు యీ రూలు వర్తించదని చెప్పిరి. యీ పద్ధతిమీద రేపల్లె బాపట్లతాలూకా గ్రామాదులలో ధాన్యం కమాండీరు చేయుచున్నట్లు తెలిసినది. (స్వ. వి)

బియ్యందిగుబడి పరీక్షలు

నిడుబ్రోలు, మే 20:

ధాన్యంబస్తా 1 కి రు 12-0-0 ధర యుండాలన్న వాదన సరియైనదా, కాదా యను విషయము యిటీవల యీ జిల్లాలో అధికారులకు, ప్రజలకు కలవర పెట్టినది. రైతునాయకు లగు శ్రీ గోగినేని లక్ష్మీనారాయణ వగైరాలు రైతుల కో-ఆపరేటివు సంస్థల తరపున రైతుల ధాన్యాల కంట్రోలు ధరల నిర్ణయమును గురించి తీవ్రఆందోళన చేయుచుండిరి. మిల్లువారు పొందుచున్న మధ్యవర్తి లాభాలు తగ్గింపజేయాలని రైతుప్రతినిధులు పట్టుబట్టిరి. పట్టణగరిష్ఠ ధరలు- బియ్యంధరలకు యుండే తేడాలు మిల్లువారికి యెక్కువ లాభాలు యిస్తూవున్నవని రైతు ప్రతినిధులు ప్రభుత్వదృష్టికి తెచ్చిరి. తత్ఫలితంగా గుంటూరు జిల్లాలో యీ నెల 8 వ తేది 10వ తేదీలలో గుంటూరు, తెనాలి, పట్టణాలలో బియ్యం తిగుబడినిగురించి గుంటూరు జిల్లాకలెక్టరు రైతు ప్రతినిధులతోగూడిన కమిటీల సమక్షాన బియ్యం దిగుబడి పరీక్ష జరిగెను.

గుంటూరులో జరిగిన రైస్‌మిల్లులో పరీక్షాఫలితముగా నూరు ధాన్యం బస్తాలకు 71 3/4 బియ్యము దిగుబడి యైనట్లు కమిటి నిర్ణయించింది. యిటీవల గుంటూరుజిల్లా కో ఆపరేటివు మార్కెటింగు ఫెడరేషన్‌వారు తెనాలి మిల్లులో ధాన్యం మిల్లు చేయించినప్పుడు నూటికి 73% బియ్యం దిగుబడి యైనట్లు నిర్ణయించిరి. యీ తేడాలకు కారణం మిల్లులలోను ధాన్యంలోను వ్యత్యాసం వుంటుందని మిల్లు యజమానులు చెప్పిరి. కమిటీకి సమాధానం చెప్పిరి. యీ పరీక్షాఫలితముగా యీ జిల్లాలో ధాన్యం గరిష్ఠ ధర రకముల బట్టి 11-9-7 నుంచి 11-15-9 వరకు నిర్ణయించబడెను. బియ్యం దిగుబాటు కమిటీవారు పరీక్షాఫలితములను బట్టి బస్తా 1 కి రు 11-8-0 వరకు ధర నిర్ణయించ వచ్చునని సలహా చెప్పిరి. యీ ధరల మార్పును గురించి రైతులకు బస్తా 1 కి 0-10-0 లు అదనం లాభం కలిగినది.

(స్వ వి)

ధాన్యంధరల కంట్రోలు

తెనాలి, మే 14:— తెనాలితాలూకాలోని గ్రామాదులనుండి అధికారులు ధాన్యం ధరలు బ 1 కి రు 11-1-0 లు నిర్ణయించి తెనాలి బియ్యపు యంత్రాలయములకు చేర్చులాగున యిప్పటికి 10,000 ల బస్తాలు ధాన్యం రైతులనుండి తీసికొనిరి. ఇప్పటికి దాదాపుగా సదరు ధాన్యం నెమ్మదిగా తెనాలికి చేర్చుచున్నారు తెనాలిలోని యంత్రాలయములు విరివిగా ధాన్యం వస్తేనే గాని రేమనింగు వచ్చేవరకి బియ్యం అందించలేవు, ప్రతి నిత్యము గుంటూరునకు తెనాలిబియ్యపు యంత్రాలయాలనుండి బియ్యం ఎగుమతి చేయబడుచున్నవి తెనాలిలో బియ్యపుబస్తా 1 కి రు 36-0-0 ల వరకు విక్రయించుచున్నారు. రేమనింగు అమలులోనికి వచ్చినచో చాలా కష్టములు రానున్నవని బీదలు భయభ్రాంతులై యున్నారు.

కడియాల గోపాలరావుగారి ప్రకటన

బెజవాడ:— "తగిన ప్రాంతాలకు పంపడానికీ, పట్టణాలలో రేమనింగు అమలు జరుపడానికీ ధాన్యం కొనగోలు అధికారులు రైతులనుండి నిర్బంధంగా ధాన్యాన్ని సేకరించుచున్నారు. తమ మిత్రులు ధాన్యాన్ని రైతులు అమ్మి వేయడానికి సిద్ధంగానే వున్నారు. కాని ప్రభుత్వంవారు వద్దనూ, బియ్యానికీ నిర్ణయించిన గరిష్ఠధరలవల్ల మిల్లులకే ఎక్కువ లాభం కలుగుతూవుంది

"ప్రస్తుతం ఈధాన్యం కొనగోలు అధికారుల విధానం రైతులను ఇబ్బంది పాలు చేయుచున్నది. దగ్గరనున్న మిల్లులలో ధాన్యమును మిల్లుపట్టించే అవకాశంవుండగా దూరపుమిల్లులకు తోలమని రైతులను ఉత్తరువులు జారీచేస్తున్నారు. ఇందువల్ల రైతులకు అనేక ఇబ్బందులు, విపరీతమగు ప్రయాస కలుగుచున్నది. ఇక ఏ రైతు ఎంతధాన్యం ఇవ్వాలి అనే నిర్ణయం గావించటంలో చాలా ఎక్కువ మొత్తాన్ని నిర్ణయించుచున్నారు. నోటీసు అందినయెడల రోజుల్లోగా ధాన్యం మిల్లుకు చేరాలట. రవాణా సౌకర్యాలను దృష్టిలో వుంచుకోక అధికారులు ఇట్టి నిర్ణయములను చేయుచున్నారు." అంటూ ఆంధ్ర రాష్ట్ర రైతు సంఘాధ్యక్షులు కడియాల గోపాలరావుగారొక ప్రకటనచేస్తున్నారు. స్థానిక రైతుసంఘములతో సంప్రతించి ఈ సేకరణచేయుట అవసరమని వీరు సూచించుచున్నారు.

కావలెను

మద్రాసు ఫైర్ సర్వీస్, విశాఖపట్టణం
అనుభవముగల డ్రైవర్లు కావలెను
వయస్సు 40 సంవత్సరముల లోపు. జీతము, కరువుభత్తెముతో సహా నెలకు రూ 51/- లు. యూనిఫారము ఉచితము.

చీఫ్ ఆఫీసరు,
మద్రాసు ఫైర్ సర్వీస్, విశాఖపట్టణం.

ఆరోగ్యమందిరము

సర్కస్ మైదానము
గవర్నరుపేట - బెజవాడ.

ఈ యుద్ధము ముగిసేవరకు యిచ్చట మేము చికిత్సాలయము తెరచియున్నాము. డాక్టరు ఆచంట లక్ష్మీపతి, బి.ఎ. ఎం.బి., సి.యం. భిషగ్రత్నగారు యిచ్చట చికిత్స చేయుదురు. రోగులు నివశించుటకు సరుపాయములు గలవు.

DIAMOND READY DYERS
Dye your clothes at home at cheap cost in eleven fast and shining colours. Sold every where. Agents wanted at all important towns.
DIAMOND SOAP CO., Bombay No. 4

టెక్‌స్టయిల్ కంట్రోలు బోర్డు

బట్టలు, నూలువర్తకు లందరికి

హెచ్చరిక

నూలుబట్టలు, నూలు, కంట్రోలు ఆర్డరు నిబంధనలకు విరుద్ధముగా యే వర్తకుడైనను ప్రవర్తించినచో అతని లైసెన్సు రద్దుచేయబడును. టెక్‌స్టయిల్ కమీషనరుగారి యిటీవలి రూలింగుప్రకారము, యే మిల్లుగూడ, బట్టలుగాని, నూలుగాని, యే వర్తకునికి సరియైన లైసెన్సులేనిదే అమ్మగూడదు. డెలివరీ చేయగూడదు. కాబట్టి లైసెన్సు రద్దు చేయుటయనగా నూలుబట్టలు, నూలు, కంట్రోలు ఆర్డరుయొక్క యిటీవలి సవరణక్రింద ఆ డీలరుకు అనుమతించిన సప్లయిప్రమాణము కోల్పోవుట యగునని తెలిసికొనవలెను.

బహుమానము రు. 1,000.

మెనో లైఫ్ పిల్సు అనేకరోజులుగా నిలిచిపోయిన ఋతుస్రావమును ఒకేదినములో చక్కబరచును. వెల రూ. 5-8-0 మెన్సో లైఫ్ స్పెషల్ ఋతుస్రావమును వెంటనే చేకూర్చుశక్తిగలది వెల రు. 12-4-0 గ్యారంటీ: పాంబ: 2 పం॥ శాస్త్రీయముగా గర్భనిరోధానికి గొప్ప ఔషధము. వెల రు. 5-4-0. నితంతర గర్భనిరోధమునకు రు. 10-4. వీటివల్ల గుణములేదని నిరూపించువారికి రూ. 1000 బహుమానము.

KAVIRAJ L. SINGHA, (A.P.M.)
Gawalmandi, LAHORE, 3 (2-91)

కళాక్షేత్ర

(శ్రీమతి రుక్మిణీదేవి నిర్వహణము క్రింద)

సంగీత శిరోమణికోర్సు

(మద్రాసు యూనివర్సిటీ)
జరుపుటకు అభ్రూపూకాబడిన మొదటి సంస్థ.
ప్రిన్సిపాల్: సంగీత కళానిధి
వైగర్ కే. వరదాచారియర్
ఏయేరు నేర్పునవి: గాత్రము అండ్ ఫిడేలు.
మొదటిసెలరు ప్రారంభము 1944 జులై 3 భరతనాట్యము, కథాకలి, గాత్ర సంగీతము, ఆంధ్రగాత్రము, ప్రమెబిక్ ఆర్టు, వెజుంటింగు లలో మామూలు కోర్సులు.
అందచ్ఛీదుగైన పరిసర వాతావరణము. హైస్కూలు కిన్డర్, హాస్టల్ యేర్పాటులకు బిషెంట్ అనిబీసెంట్ స్కూలుతో అనుసరించినవి.
పగటి విద్యార్థులకు రానుపోను వసతులు.
వివరములకు: 8 అణాలతో తిగిన అడ్రసుతో వ్రాసి తెలిసికొన వచ్చును.

మేనేజరు, కళాక్షేత్ర,
అడయార్, మద్రాసు.

నెరసిన వెంట్రుకలు

పోగొట్టుకొనుడు

"విపరైస్ హైరాయిలు" (రిజిస్టర్డు)

వెంట్రుకలు యెంతనెరసినా సరే, అమూలాగ్రంగా నల్లగా నిగనిగలాడుచుట్లు చేయును. ఇది 10 సంవత్సరములకు పైగా డాక్టర్లచే వాడబడి సిఫార్సుచేయబడినది. రంగు వేయుకంటే మూడు పెయ్యండి. నేటినుంచే విపరైస్ వాడడం ప్రారంభించండి. పెద్ద సీసా రు 3-4/-లు, చిన్నసీసా రు 2/- మూడుసీసాలు కంటే పోస్టేజి ఉచితం.

ఏజంట్లు:—అప్పా అండ్ కో,
285, వైనాబజారువీధి, మద్రాసు.
స్టాకిస్టులు:—సి. జె. సేత్, 2, బందర్ వీధి, మద్రాసు న్యూ స్ట్రీట్, తిరుపతి.

కుష్ఠు, బొల్లివగైరా
మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు
గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము.
జి.వి.రెడ్డి, ప్రొప్రయిటరు, బి.రెడ్డిఅండ్కో.
(రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

10-వ నేషనల్ ఇండస్ట్రియల్ ఎక్జిబిషన్,

రాజమండ్రి.

పిఠాపురం యువరాజాగారి బంగాళాపు ఆనుకొనియున్న స్థలంకనోడుమీద 1944 జూన్ 9 మొదలు ఆఖండగోదావరి పుష్కరములలో పైన తెలిపిన ప్రదర్శనము జరుగును. వారివారి వస్తువులు ప్రదర్శించుటకు పారిశ్రామికులకు, శిల్పులకు దివ్యమైన తరుణము. స్టాల్సును వెంటనే బుకింగు చేసికొనుడు. వివరములకు:—

ఎస్. నూరుద్దీన్,
మేనేజింగ్ ప్రొప్రయిటరు,
నేషనల్ యిండస్ట్రియల్ యెక్జిబిషన్, రాజమండ్రి.

ముద్దులొలుకు ముఖారవిందము

మీరు యెన్నడును బహుజాలని గొప్ప ఆస్తి, ముద్దులొలుకు ముఖారవిందము.

పేపనూనెతో చేయబడిన మార్గోసబ్బు ఒక్కటే సిపరైవ సబ్బు. పేపనూనె చర్మమునకు అమూల్యమైన తైలమని చర్మ నిపుణుల ఉద్దేశము.

ప్రతిరోజు మార్గోసబ్బును వాడి మీ ముఖలావణ్యమును కాపాడుకొనుడు.

మార్గో సబ్బు
టాయిలెట్ & మెడిసినల్
కలకత్తా కెమికల్



కేవలము సరిక్రొత్తది

కేరళ సాలిడ్ డెంటిఫ్రయిస్

దంతముల పరిశుభ్రతకు శ్రేష్ఠమైనది

శాస్త్రీయముగా తయారు చేయబడి సరసమైన ఖరీదు నిర్ణయింపబడినది.
అందమైన బేక్‌లయిట్ ట్యూబులలోను అట్టల రీఫిల్సులోను దొరకును.
తయారు చేసినది.

కేరళ సోప్ యిన్‌స్టిట్యూట్, కాలికట్.
K. S. I. 3. (ప్రభుత్వ సంస్థ)

సదా ఆనందము!

మీ చిన్న ఆరోగ్యం విషయంలో మీ రేమార్గము- అశ్రద్ధ చేయకండి. దీర్ఘకాలంలో అస్వస్థత కలిగినప్పుడు, పండ్లులూడటం ప్రారంభం అయినప్పుడు చిన్నకు అలంబిక్ గ్రైప్ క్యూర్ ఇయ్యాలి.

అలంబిక్ గ్రైప్ క్యూర్ పిల్లలకు కలిగే కడుపుకొట్టి, పనరు, కడుపుపట్టు మొదలైన అస్వస్థతలకు వెంటనే ఉపశమనం ప్రధాన ఔషధం. ఇంట్లో ఎల్లప్పుడూ ఒక బుడ్డి వుంచుకోవాలి.

కెమిస్టులందరివద్ద దొరుకుతుంది.

గ్రైప్ క్యూర్

అలంబిక్ కెమికల్ వర్క్సు కంపెనీ లిమిటెడ్. బరోడా.

ఉపాధ్యాయుల స్థితి

కలకత్తా, మే 23:

విశ్వవిద్యాలయములు మున్నగు ఉన్నత విద్యాసంస్థలు ఉపాధ్యాయుల శిక్షణము, రిక్రూటుమెంటు, ఉద్యోగ పదోన్నతులను సంబంధించిన సమస్యలను ఇంకా ప్రభుత్వమువారు విచారించుచున్నట్లు తెలియవచ్చినది. అ. ప్రె

మదరాసు రేడియో

మే 25 గురువారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-10 యం. సత్యమూర్తి (వీడేలు) మ॥ 1-40, 2-30; రికార్డులు. మ॥ 1-0 సా॥ 4-30 యస్. వి. యస్. నారాయణన్. 3-0 టి. వి. శ్యామల. సా॥ 5-30; రా॥ 10-0 జే. సుగుంది. రా॥ 7-0; 8-0 సి. కృష్ణవేణి. 8-30 రికార్డులు. 9-45 గోష్ఠిగానం. 9-0 యుద్ధసహాయ్య ప్రయత్నం.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; తెలుగులో వార్తలు. సా॥ 7-0 యువవార్తలవిమర్శ (తెలుగు) 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. 9-20 ప్రయాగ నరసింహశాస్త్రి (అష్టపదులు)

మే 26 శుక్రవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-10 టి. వి. సుబ్బుతాయి. మ॥ 1-0 స్త్రీలకై తెలుగులో ప్రసారం. 1-40; 2-30 రికార్డులు. 3-0 డి. కోకిలం. సా॥ 5-30; రా॥ 8-0 పల్లాకి మిడి రామశర్మ (వీణ) 6-40 రికార్డులు. 7-0; రా॥ 10-0 ధి యం. నారాయణదాస్. 8-30 రమికనాటకం. 9-0 వ్యాయామక్రీడల విమర్శ.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; తెలుగులో వార్తలు. సా॥ 6-40 రసరంగిణి. 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

టీ రోజ్

వాడుక కనువైన

స్నానపు సబ్బు

స్నానానికి సమయమైనప్పుడు చిన్నపిల్లలు, నవ్వుతూ పిల్లి కూనలాగా ఆడుతుంటారు. కాని "టీరోజ్" సబ్బు చేతులో నుంచి జారిపోదు. తెలివిగా చేయబడినదాని ఆకారం తల్లి చేతిలో సరిగ్గా అమరును. దానిపై వైపు, వుబ్బెత్తుభాగము రుద్దుటకు అనుకూలంగా నుండును.

"టీరోజ్" సబ్బు బిడ్డల మృదువైన చర్మానికి ప్రశస్తమైనది. అది రుద్దిన కొలది నురుగువచ్చి, మురికినిపూర్తిగా పోగొట్టును. నేడే ఒక బిళ్ళ తెచ్చుకొనుడు.

అన్నిచోట్ల అమ్మబడును.

Bombay Soap Factory

ESTD. 1904.

Office & Showroom:—

105, Abdul Rehman St., BOMBAY.

డిటెన్యూల విడుదల

రాజమహేంద్రవరము, మే 23:

నిన్న సాయంకాలము రాజమండ్రి సెంట్రలుజైలులో డిటెన్యూలుగా నున్న శ్రీ ఆర్. రామనాథన్, శ్రీ మహీధర రామమోహనరావు, శ్రీ ఆర్. యం. కొలికన్న, సి. కన్నన్, పి. యస్. నంబూదిరిపాడు, సి. రాఘవన్ నాయర్, యస్. కె. కట్టిక్ గార్లను మదరాసు దౌర్జనవిరోధి వారి అర్జీలకు లోబడి, విడుదల చేసిరి.

ఇకను 18 గురు డిటెన్యూలు రాజమండ్రి సెంట్రలుజైలులో నున్నారని యు, శ్రీ ఆర్. రామనాథనుగారు తెల్పిరి.

చిట్టివేని అధ్యయ్యగారి విడుదల

తెనాలి తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ చిట్టివేని అధ్యయ్యగారు తమ జిల్లా జైలునుండి నెలరోజులు పెరోలుపై విడుదలగా బరి 23 తెనాలికి వచ్చి వారి స్వగ్రామము ఈమనికి వెళ్లిరి.

పెరోలు పొడిగింపు

ప్రొద్దుటూరు: శ్రీ కొల్లి బాలవారాయణరెడ్డిగారు, బి. ఎ. ప్లీడరు ఇప్పటికి సుమారు సంవత్సరమునకు పైగా తిరుపూరు జైలునందు "డిటెన్యూ"గా వుంటూ వున్నారు. ఒక నెల క్రిందట వారికి పెరోలు క్రింద విడుదలచేసిరి. పెరోలును వరలు జూలు 9 వ తేదీ వరకు అధికము చేసుకొనుటకు వుత్తరవు నొసంగిరి.

మదరాసు ధరలు

మదరాసు, మే 24:

వేరుపెసర: (531 పౌ॥ లు॥ 1 కి ఎక్కువోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషిన్‌పప్పు తిళ్లు ఆపిసువెం 68-5 0; 71-8-0 వేరుపెసర మూడె (ఇంగ్లీషు కాండి 500 పౌనుగంటి) 1 కి చెక్కురకం 158-0-0 ఎక్కువెల్డర్ పేల్చుటకు పహా 161-0-0 162-0-0 కొబ్బరి నూనె 38 పౌనుగంతక్కు 1 కి 17 0-9 కొబ్బరి కాయలు (పిలోను రకం) 1100 కి 130-0-0. 150-0-0; కొండి రకం కొరదాచేరి 95-0-0. 105-0-0; ఆముదము (మిల్ డిలివరీ) ఎక్కువెల్లరు వర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగంటి 11 వ రకం 203-0-0;

చక్కెర: కాన్పూరు 45-12-9. 48-14-3. బంగారు, వెండి: పవరము 1 కి (ఎల్లరదర) 51-12-0 పెట్టాబంగారు తులం 75-4-0; కిలువెండి తులము 100 కి (రెడి) 131-8-0; కలంవెండి 1 కి 1-6-0.

సేల్స్‌టాక్సు, ప్రత్యేకం.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, మే 23:

న్యూయార్కు ప్రత్తి: జూలై 20.68/20.68 అక్టోబరు 19 93/19 93; డిసెంబరు 19 68 19 68 జనవరి 19.63/19.63 మార్చి 19.45/19.45 మే 19.23/19 23 మిడ్లింగ్ హోదు 21.55

జూలై	(గిడ్డంగర)	20 71
	(కొన్నదర)	20 65

జూలై వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెం	20.66
నిన్న ,,	20.69
నేటి ముగింపు వెం	20 68
నిన్న ,,	20 64

బొంబయి ధరలు

బొంబయి, మే 24:

జరిలా ప్రత్తి	నిన్నసాయంత్రం	నేటిమధ్యాహ్నం
మే	415	—
జూలై	430 0	429-0
సెప్టెంబరు	441-0	440-8

బులియన్ మార్కెటులో యీ వారం వ్యాపారం జరుగలేదు. (అ. ప్రె)

దొంగతనంగా బియ్యంసరఫరా

బాపట్ల, మే 23:

బాపట్లలో బియ్యము దొరకక ప్రజలు బహు యిబ్బందిపడుచుండగా వర్తకులు యితర గ్రామములవారికి కంట్రోలు ధరకు గాక దొంగచాటుగా ధరకు ఫ్రీమార్కెట్ లేకుండగా విక్రయించుచున్నారు అని ప్రజలు గోలపెట్టుచుండగా పోలీసువారు విచారించుటకు గస్తీ తిరుగుచుండగా సరసాయపాలెంకు చెందిన పావుకొండ్లు నలుగురు పర్మిట్ లేకుండా బాపట్లలో కొని 8 గుడ్డబండ్లపై 48 బస్తాల బియ్యము 2 బస్తాల తవుడు తీసుకొని రహస్యముగా 19 వ తేదీ రాత్రి 2 గంటలకు బాపట్ల పొన్నూరు గోడ్డున వెళుచుండగా బాపట్ల పోలీసువారు వారిని పట్టుకొని డిఫెన్సు రూలు 81 (4) క్రింద కేసు పెట్టియున్నారు. కేసు దర్యాప్తు చేయుచున్నారు.

ప్రతిభగల విద్యార్థిని

రాజోలు, మే 23:

శ్రీ పద్మావతిదేవి, యర్రమిల్లి సూర్యనారాయణరావు పాలకొల్లు గవర్నమెంటు డాక్టరుగారి ఏకైకపుత్రిక 17 సంవత్సరముల వయస్సు కాకినాడ మహారాజా వారి కాలేజీనుండి గత నూర్పిలో జరిగిన బి. యె. పరీక్షకు వెళ్ళినది అందులో ఇంగ్లీషులో ఒకే ఫస్టుక్లాసు అది ఆమెది "ఇకనమిక్సు" గ్రూపు. అదులో కూడా ఫస్టుక్లాసు ఆమెదే ఆంధ్రులల్లో పట్టపరీక్షల్లో ఇంతవరకు ఇంకెటి బొన్నత్యమును పొందిన విద్యార్థినులు లేరు ఇప్పటికి నాలుగు సంవత్సరములనుండి ఇంటరు, బి. యె. తరగతులలో ఉపన్యాస పోటీ పరీక్షలలో ఆంధ్రరాష్ట్రములో గల కళాశాలల విద్యార్థి, విద్యార్థినులతో పోటీచేసి గెలుపొంది అనేక బహుమతులను పొందినది.

నల్లూరి పాపయ్యగారి రాజీనామా

బెజవాడ, మే 20:

కృష్ణా కో-ఆపరేటివు సెంట్రలుస్టోర్సు ప్రారంభించినదాది అధ్యక్షుడుగా వున్న నల్లూరు పాపయ్యచౌదరిగారు తమ అధ్యక్షతపదవికి, డైరెక్టరుపదవికి రాజీనామా నిచ్చిరి. రాజీనామాకు కారణము భరించరాని అనవసరమైన అధికార అవకతవకలవల్ల సెంట్రలు స్టోర్సును ప్రజోపయోగముగా నడుపుటకు వీలు లేనందువల్లనని తెలియుచున్నది. పాపయ్యగారికి సుమారు 26 సంవత్సరములనుండి సహకార సంస్థల అనుభవము కలదు వీరి రాజీనామా కొంత అలజడి కలుగజేయునని తలుస్తున్నారు.

కృష్ణాజిల్లా బోర్డు

ప్రభుత్వ నామినేషన్లు

బెజవాడ, మే 20:

కృష్ణాజిల్లా బోర్డుకు ప్రభుత్వమువారు ప్రకటించిన నియమిత సభ్యులపేర్లు చాలమందికి ఆశ్చర్యమును కలుగచేసినది. ప్రభుత్వమున కెల్లప్పుడును అండగావుండియు ధనికులకు వేలకు వేలు సహాయము చేసి ప్రభుత్వము యొక్క మన్ననలకు యెప్పుడూ ఉవ్విళ్లూరుతూ ఉండి, స్థానిక సంస్థలకు తంత్రాలతో అరిచేతిన ఉద్దడు లెవ్వరూ లేరు. జమీందారులు, మీర్జాపురం, చల్లపల్లి కమ్మ కాపునాయకులనేవాళ్లు ఈ సభ్యుల్లో ఒక్కరూ లేరు. నామినేటు సభ్యుల పేర్లలో ముప్పాతికపుపైగా జిల్లాలో యెవరికీ తెలియనివారు. జిల్లా కలెక్టరుగా ఉద్యోగము చేసి ప్రస్తుతము పించను పుచ్చుకొని బందరులో స్థిరనివాస మేర్పరుచుకొన్న ఖాన్‌బహద్దరు మహమ్మదు హుమాయూను సాహెబుగారు జిల్లాబోర్డు అధ్యక్షుడుగా, యార్లగడ్డ గంగాధర ప్రసాదు (సరస్వతీ టాకీసు కామందు, బెజవాడ) ఉపాధ్యక్షుడుగా యెన్నుకొనబడుదు రని తలుస్తున్నారు. ఇప్పుడు నామినేటుచేయబడిన సభ్యులందు హుమాయూను సాహెబుగారు ఏర్పరచుకొన్న వారేగట. స్థానికసంస్థల నుభవమున్నవారసలు లేనేలేరని చెప్పాలి ఈ సభ్యుల్లో బందరులో జూను 12 వ తేదీన అధ్యక్షుని యెన్నిక జరుగవచ్చును.

రాజకీయ నిర్బంధితులు

రాజమహేంద్రవరం, మే 22:

1942 ఆగస్టులో డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సు క్రింద, పెద్దాపురం సబ్‌డివిజనలు మేజస్ట్రేటుగారిచే, రెండుసంవత్సరములు శిక్షవిధింపబడిన, శ్రీయుతులగు యేమూరి సూర్యనారాయణ, గెడ్డం కేశవ సోమయాజులుగార్లు తమ శిక్షానంతరము, మే 19 వ తేదీన అల్లిపురం క్యాంపు జయిలునుండి విడుదలయిరి. శ్రీ సూర్యనారాయణగారు 30 పౌనులు, శ్రీ కేశవ సోమయాజులుగారు, 20 పౌనులు తగ్గినారు. స్వ వి.

చైనాకు అరువుకవులు సహాయం

యూరోపు యుద్ధం ముగిశాక రష్యాకు పంపిన సామగ్రియంతా మార్చబడును

లండను, మే 23:

యూరోపులో యుద్ధముముగిశాక రష్యాకు అరువుకవులు పద్ధతిక్రింద పంపబడిన అపార యుద్ధసామగ్రియంతా చైనాకు మార్చబడుటకు అమెరికా ఉపాధ్యక్షుడు వాలెస్‌గారు చైనాకు వెళ్ళుటలో ప్రధానోద్దేశ్యము దియనియిక్కడ సోమవారంనాడు వివరింపబడెను అరువు కవులు ఒడంబడిక ప్రకారం రష్యాకు పంపిన సామగ్రి నంతా మంచి స్థితిలో తిరిగి యిచ్చివేయుటనే షరతు కలదు యుద్ధ పరికరాల్నాటిని రష్యాదేశం తిరిగి అమెరికాకు పంపాలంటే నాటిని నాలాగా దూరం రవాణా చేయవలసివచ్చును. అట్టి కష్టం లేకుండా రష్యాబడసిన సామగ్రిని, చైనాకు భూమార్గముద్వారా పంపివేసే శ్రమ తగ్గిపోవునే ఉద్దేశ్యంతో యీ ఏర్పాటు చేయాలనిఅమెరికా ఎంచుచున్నది. రష్యాదేశం ఆ యుద్ధసామగ్రిని ఒక విశ్రాంతిస్థలం ద్వారా చైనాకు పంపితే జపానుతో తన తటస్థనైజాకి భంగం కాకూడదని విజ్ఞులు అభిప్రాయపడుచున్నారు. రాయిటరు.

హోనానులో చైనాసేనల విజృంభణ

చుకింగు, మే 23:

హోనాను రంగంలో చైనాసేనలు తిరిగి పెద్ద ఎత్తున తిరుగుదాడులు ప్రారంభించాయని యీ రాత్రి వెలువడ్డ ప్రకటన తెలుపుతోంది. అవి మూడు శాఖలుగా దెబ్బతీస్తున్నాయి. రాయిటరు.

చెఫాంగ్‌ను చైనాసేనలు ఆక్రమించాయి

చుంకింగ్, మే 23:

యునాన్ నుండి బర్మా సరిహద్దువైపు తోసుకొనిపోతున్న చైనాసేనలు సాల్వీను నదికి పశ్చిమంగా బర్మాలోడుమీద యుండే చెఫాంగ్‌ను ఆక్రమించాయని యీరాత్రి వెలువడిన చైనా అధికారప్రకటన తెలుపుతోంది. ఈస్థలం చైనీయుల వశమైనందున బ్యూగ్లిక్ లోనుండే జపానుసేనలకు ఉపద్రవం ఎక్కువై ఆ సేనను ఉపసంహరింప వీలులేనట్లు అయినది దీని వల్ల బర్మాలోడులోని లాషియోకు చైనాసేన లిపుడు సుదాపు వందమైళ్ల చేరువలో నన్నవి. (రాయిటరు)

ఇటలీ యుద్ధం

1వ పేజీ తరువాయి

చేసినట్లు వార్త వచ్చినది. ఇట్రినుండిపోవు రోడ్డుపై హిట్లరుశ్రేణిలో ప్రధాన కేంద్రమగు పాంటికార్వోకు 6 మైళ్లు పశ్చిమంగ పికోనగర మున్నది. పికోనగరం ఖాళీచేయబడినట్లు జర్మనులు అంగీకరించుచున్నారు.

పాంటికార్వోనగర పీఠములలో ఇంకను ఫ్రాన్సుసేనలకు జర్మనుసేనలకు యుద్ధం జరుగుచున్నదని వార్తలు వచ్చినవి. పీడిమాంటినగరంలోకూడ అచ్చటచ్చట శత్రుసేన లున్నవనియు, కాసినోవలెనే ఇచ్చట కూడ నిశ్శేషంగ శత్రువును తరిమివేయుటకు కొంతికాలం పట్టవచ్చుననియు రూటరు ప్రత్యేక విలేఖరి వ్రాయుచున్నాడు.

యుద్ధపు తీవ్రత

నేటిదినం జరిగిన యుద్ధం అతిదారుణముగ నుండెనని యుద్ధరంగాలనుండి వచ్చిన వార్తలవల్ల విదితమగుచున్నది ఒకదినంలోనే సంపూర్ణముగ విజయము పొందవలెనను సంకల్పంతో మిత్రసేనలు విజృంభణ సాగించుచున్నట్లు తోచుచున్నదని జర్మనీ రేడియోయుద్ధవార్తల వాఖ్యాత చెప్పెను. బ్రిటిషు ప్రచారణశాఖ మంత్రి బ్రెండెను బ్రాకెనుగారు ఇటలీ యుద్ధాన్ని వివరిస్తు యుద్ధం అతితీవ్రరూపం దాల్చుచున్నదియు, జర్మనీసేనలు ఎన్నడును ఇంతటి తీవ్రమగు దెబ్బలకు గురు కాలేదనియు చెప్పిరి.

జర్మనుల ప్రతిఘటన

అన్ని ప్రాంతములలోని రిజర్వుసేనలు హిట్లరులైను సంరక్షణకై పంపబడుటచే ఈ ప్రాంతాన మిత్రసేనలను పట్టుదలతో ప్రతిఘటింప కెస్సర్లింగుగారు సంకల్పించుకొనినట్లు విదితమగుచున్నది.

హిట్లరులైన పొడుగున జర్మనుల ప్రతిఘటన అధికమైనది. మిత్రబలం అధికంగ వున్నందున దీర్ఘకాలం ప్రతిఘటన సాగించి మిత్రసేనల పురోగమనాన్ని అరికట్టుట అసాధ్యమని కెస్సర్లింగుగారికి కూడ తెలియును. కాని పురోగమన వేగమును తగ్గించి ఎంతకాలం ఆటంకపరుప వీలగునో అంతకాలం ఆటంకపరుప కెస్సర్లింగుగా రుద్దేశించుచున్నట్లు తోచుచున్నది.

స్థానిక వార్తలు

యం. యు, సీ. హాకీ

మదరాసు, మే 24:

పైపందెములలో నిన్నటిరోజున పచ్చయప్పాస్ జట్టు యం. సి. సి. జట్టును 10 గోలులతో ఓడించెను.

8 గురు డెటెన్యూల విడుదల

రాజమండ్రి జైలునుండి ఇద్దరు తంజావూరు జైలునుండి ఆర్గురు మధుర జిల్లా వాసులైన డెటెన్యూలను ప్రభుత్వం వారు విడదలచేశారు.

కడలూరుకు ప్రయాణ నిషేధం

మే 27: జూను 9 తేదీల మధ్య బ్రహ్మోత్సవానికై కడలూరుకు పోయే యాత్రికులకు 30 మైళ్లలోపల స్టేషన్లనుండి బస్సులకు టికెట్లు ఇవ్వరు

శ్రీ కొండా వెంకటప్పయ్య పంతులుగారు

బెంగుళూరు, మే 24:

దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారు రాయలసీమలో వుండగా సుస్త్రీపడి విశ్రాంతికై బెంగుళూరువచ్చి యుండిరి. వారి ఆరోగ్యం కుదుటబడుతోందని తెలుస్తోంది. అ. ప్రె

శ్రీమతి పూర్ణిమా బెనర్జీ యింటిసోదా

జలహాబాదు, మే 24:

శ్రీ రామ్‌మనోహర్ లోహియాగారితో సహా బొంబాయిలో అరెస్టుకాబడిన శ్రీమతి పూర్ణిమా బెనర్జీపతి యింటిని నిన్న జిల్లాగూఢచారిదళమువారును పోలీసులును సోదా చేసిరి. ఆక్షేపణీయమైన దేమియు దొరకలేదని తెలియుచున్నది. కొంది ఉత్తరములను మాత్రము పోలీసులు తీసికొనివెళ్లిరి. అ. ప్రె.



సున్నితమైన యిష్టముగల పిల్లల కాహారము

సున్నితమైన యిష్టముగల పిల్లల కాహారము. పిల్లలు ఆహారమును తీసికొనకుండుట పిల్లప్పుడు పెంకితనమువలన గాదు. మిక్కిలి తక్కువగా బలహీనతయు, అతిశ్రమయు దీనికి కారణములు. సూతవస్తు, రుచ్యమై, బలకరమై సులభముగా జీర్ణమగు ఆహారముయొక్క ప్రోత్సాహ మవసరము.

సున్నితమైన ఇష్టముగల పిల్లలు త్వరగా హార్లిక్సువలన బలమును పొందెదరు. దాని సువాసన వారికిష్టము; అది వారి క్రమమైన ఆరోగ్యములో నుంచును. హార్లిక్సు ఎట్టి మనస్సేచ్ఛగల జబ్బుమనకైన హెచ్చైన పోషణ నీయగల రూపములోనున్న ఆహారము.

శీఘ్రముగా ఆశ్చర్యకరమగు మార్పును మీరుచూచెదరు. ఆకలి హెచ్చగును, నంకుతనము తగ్గును. పలువరి శరీరము మెల్లగా బలియగును. ఆరోగ్యకరమగు సూచించుచురంగు చెక్కిళ్లపచ్చను త్వరగా పెరుగుటకును, కష్టపడి ఆడుకొనుటకును కావలసిన శక్తివంతియు హార్లిక్సు పిల్లల కిచ్చును.

హార్లిక్స్ ఆరోగ్యమును బలమును ఇచ్చును.

H 4144

మే 25 నుండి ప్రారంభము

రాజ్ మహల్

హైదరాబాద్.

డిస్ట్రిబ్యూటర్సు

కోహినూర్ ఫిల్మ్స్

హుసన్ బాను, త్రిలోక్ కపూర్, యాకూబ్, మీర్జా ముషర్ఫ్, కళ్యాణి వగైరా

డైరెక్షన్: రఫిక్ రిజ్వి.

మీ అభిమాన థియేటరులో విడుదలకై వేచియుండుడు.

ఇది హిందూ ముస్లింఐకమత్యమునకు సందేశమొసంగు చిత్రము.

Phone: 2184. పెరిబోరియల్ రైట్సుకు, బుకింగుకు: శ్రీ బాలకృష్ణ పిక్చర్సు, బెంగుళూరు సిటీ. 'Grams' BALKRISHNA

ఆరోగ్యమే సౌఖ్యము

అనుభవించుటకు కావలసినంత శక్తివుంటే జీవితం ఒక తమాషాగా వుంటుంది. ఆటపాటల్లో పాల్గొనలేని పిల్లలు ఎంత సౌఖ్యమును కోల్పోవుచున్నారో ఆలోచించండి. చిన్నతనంనా వుండుట ఒక మాటే. గాన వారిని మంచి ఆరోగ్యవంతులుగా చేయండి. వారికి మంచి ఆహారము ఎక్కువగా కావలసి వుంటుంది. ఆహారమును శక్తివంతమైన డాల్డాతో వండవలెను. విటమిన్లతో నిండిన డాల్డా ప్రకృతి సిద్ధమైన ఆహార పదార్థముల నివ్వగలదు. మరియు ఆరోగ్యమును కాపాడుచు సౌఖ్యమును వృద్ధి చేయగలదు.

డాల్డా పాకశాస్త్రమను పుస్తకము మీ దగ్గర వుంచుకొనుట అవశ్యకము (ఇంగ్లీషులో అచ్చువేయబడినది). 150 ఇండియన్ రినుబండారములు తయారుచేయు దర్శనులు, వుపయోగమైన విషయములు గలవు. 4 అణాల బిళ్లలు Dept. D7 P. O. Box No. 353, Bombay, పంపుడు.

విటమిన్లతోనిండిన డాల్డా బలమునకు

అంతయు రాకముంతో కూడినదని గ్యారంటీ . . . సీల్లు చేయబడిన టిన్నులలోనే అమ్మబడును 1, 2, 5, 10, పౌన్లు

THE HINDUSTAN VANASPATI MANUFACTURING CO., L

రూ. 5,000 గెల్వండి

గవర్నమెంటు రిజిస్టర్డు నెం. 1055. కాంపిటీషను నెం. 23.

రు 3,000 లు ప్రథమ బహుమతి, మద్రాసు ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు లిమిటెడ్‌లో వుంచిన మా సీల్డు సొల్యూషనతో సరిగానుండు ఆల్‌కరక్టు చతురములు పంపిన వారికి. రు 1,500 లు రెండవ బహుమతి, మొదటి రెండువరుసలు రైటుగా పంపినవారికి, రు 500 లు మూడవబహుమతి, మొదటివరుస రైటుగా పంపినవారికి అంతా రైటుగా నున్న ప్రతి సొల్యూషనకు రు 300 లు బహుమతి గ్యారంటీగా యివ్వబడును.

అఖరు పోస్టింగు తేది 3-6-44 ఫలితముల తేది 13-6-44

38



ఈ చతురములో 2 మొదలు 17 వరకుగల సంఖ్యలు వాడి అడ్డము, నిలువు, మూలగాను వేసి కూడినచో 38కి మొత్తము రావలెను. ఒక చతురములో ఒకసంఖ్య ఒక్కసారి మాత్రమే వాడవలెను. ప్రవేశరుసుము మొదటి చతురమునకు రు 1-0-0 మాత్రమే. ప్రతి 6 చతురములు రు 5 లు.

నిబంధనలు:—ఈ చతురములు కాగితముమీద వేసి పంపుకోవచ్చును. ప్రవేశరుసుము మనియార్డరు ద్వారా గాని క్రాసు చేయని పోస్టల్ ఆర్డర్లద్వారాగాని పంపవలెను. చతురములతో మనియార్డరు రశీదును, ఫలితములకై చిటి అంటించిన మీ అడ్రసు వ్రాసిన ఒక కవరును జతపర్చవలెను. సొమ్ము పంపకుండా చతురములు పంపిన ఆ చతురములు కేన్సల్ చేయబడును. మొత్తము రు 5,000 లకు తక్కువ వచ్చినయెడల ఆవిధంగా బహుమతుల మొత్తం మారును. కవరు మీద నెం. 22 సొల్యూషన్ అడ్రసు, కాంపిటీషన్ నెంబరు పంపిన యెంత్రిలసంఖ్య తెలుపవలెను. ఈ కాంపిటీషనుకు సంబంధించినవాటికి మేనేజరుగారి తీర్పు ఖాయమైనదిగాను, కట్టుదిట్టమైనదిగా నుండునని తెలుసుకోవలెను. ఈ నిబంధనలను పూర్తిగా అనుసరించువారే యిందు పాల్గొనవలెను. ఇందుకు సంబంధించి వుత్తరప్రత్యుత్తరములు జరుపబడవు.

నెం. 22 కి సొల్యూషన్

7	10	16	1
4	13	11	6
9	8	2	15
14	3	5	12

చతురములు మనియార్డర్లు యీక్రింది అడ్రసుకు పంపవలెను.

ప్రభాత్ ట్రేడింగ్ కంపెనీ,

(ఏ. పి.) పో. బా. 54, జి. టి. మద్రాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras.